పెన్ పవర్
తెలంగాణ రౌండప్




# అక్రమ నిర్మాణం పూర్తయ్యేదాకా నిద్రపోయారా..?

- బేస్మెంట్-పుట్టింగ్‌ల దశలోనే రోడ్డు ఆక్రమణపై ఫిర్యాదు..
- అక్రమార్కునితో "ఒప్పందపు ఒడంబడికలు" చర్యలకు అడ్డొచ్చాయా..?



బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలో రోడ్డును ఆక్రమించిన..తాజా చిత్రం..

- గ్రీన్‌హిల్స్ కాలనీలో రోడ్డు కబ్జా, సెట్‌బ్యాక్‌ల ఉల్లంఘనలు, అధికారుల తీరుపై ప్రశ్నలు..
- జూలై 7న పుట్టింగ్‌ల దశలోనే ఫిర్యాదులు చేసినా స్పందన లేదు..?
- మొక్కుబడిగా అసంపూర్తి వివరాలతో అక్టోబర్ 9న నోటీసులు సిద్ధం..!
- అయిన్పటికీ.. విచారణకు ఒక్కరోజు ముందే (అక్టోబర్ 13న) నోటీసుల జారీ..!
- అధికారుల కాలయాపనపై తీవ్ర విమర్శలు.. రోడ్డు కబ్జాపై డిప్యూటీ కమిషనర్‌కే ఫిర్యాదు..

- జూలైలో ఫిర్యాదు చేస్తే.. అక్టోబర్‌లో షోకాజ్ నోటీసు..! రోడ్డు కబ్జాపై ఇంత నిర్లక్ష్యమా..?
- 3 నెలలుగా ఫిర్యాదుల బేఖాతర్..! నిర్మాణం తుది దశలో షోకాజ్ నోటీసు..?
- అక్రమ నిర్మాణానికి దుండిగల్ సర్కిల్-59 అధికారులు పరోక్షంగా సహకారమా..?
- డిప్యూటీ కమిషనర్ సారూ..!మీ అధికారుల విధులు ఎవరిని ఉద్ధరించడానికి..?
- ప్రమాదకర అక్రమ కట్టడాలకూ సహకరించడనికే మొగ్గు చూపుతారు..?
- మీవల్ల ప్రజలకు ఒరిగేది ఏముంది..? ప్రమాదకర పరిస్థితులు తప్ప..!
- ఏ ఒక్క అధికారులు విధులపట్ల పారదర్శకతతో వ్యవహరిస్తున్నారా..?



గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలో రోడ్డు ఆక్రమణతో నిర్మిస్తున్న భవనం..

-4లో

## అధికారుల తీరుపై ప్రశ్నలు..

(1)..జూలై 7 నుంచే ఫిర్యాదు: గ్రీన్‌హిల్స్ కాలనీలో రోడ్డు ఆక్రమణపై మున్సిపల్ అధికారులకు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు స్క్రీన్‌షాట్‌ల ఆధారం..
(2)..25 అడుగుల రోడ్డుకు ముప్పు: లేఅవుట్ ప్రకారం 25 అడుగుల రహదారిలో సుమారు 10 అడుగుల ఆక్రమణ జరిగిందన్న ఫిర్యాదుదారుల ఆరోపణ..
(3)..నిర్మాణం సాగుతున్నా మౌనం వహించారు.. పునాదుల దశలోనే ఫిర్యాదు చేసినా సకాలంలో అడ్డుకోలేదని, ఆలస్యంగా జారీచేసిన షోకాజ్ నోటీసుతో తేటతెల్లం అయిందని విమర్శలు..
(4)..మూడు నెలల తర్వాత నోటీసు: అక్టోబర్ 9న షోకాజ్ సిద్ధం..అక్టోబర్ 13న జారీ..!నోటీసు ఆలస్యానికి కారణాలపై అధికారులు వివరణ ఇస్తారా..?
(5)..జి౦2కు అనుమతి.. సెట్‌బ్యాక్‌లపై అభ్యంతరాలు: ప్లాట్ నెం. 31, సర్వే నెం. 134లో రోడ్డు ఆక్రమణ, సెట్‌బ్యాక్‌ల కబ్జా జరిగినట్లు నోటీసులో ప్రస్తావించిన అధికారులు..
(6).. వాట్సప్ ఫిర్యాదుతో స్పందించని డిప్యూటీ కమిషనర్.. ప్రజావాణి ఫిర్యాదుతో కదలిన యంత్రాంగం..?: సెప్టెంబర్ 28న గడ్డం శ్రీనివాసు ఫిర్యాదు చేసినట్లు నోటీసులో పేర్కొన్న అధికారులు.. వాట్సప్ ఫిర్యాదు లెక్కలేదా సార్లకు..?
(7)..విచారణకు ఒక్కరోజు ముందే నోటీసు అందినట్లు నమోదు: అక్టోబర్ 13న సాయంత్రం 4.42 గంటలకు స్వీకరణ.. అక్టోబర్ 14న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొనడం గమనార్హం..
(8)..నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశం: అనధికార పనులను తక్షణమే ఆపాలని, నోటీసు అందిన 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని అధికారుల సూచన.. మూడు నెలలుగా నిద్రపోతున్నారా..? అంటూ ప్రశ్నలు..
(9)..ఇది నిర్లక్ష్యమా..? సహకారమా?: ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, తనిఖీ నివేదికలు, రోడ్డు కొలతలను వెల్లడించి బాధ్యత ఎవరిదో తేల్చాలని ఉన్నతాధికారులను ఫిర్యాదు దారుడు డిమాండ్ చేశాడు..

నిర్మాణం పూర్తయ్యేదాకా నోటీసుల జారీకీ మూడు నెలల కాలయాపన దేనికి..? రోడ్డు ఆక్రమణ, సెట్‌బ్యాక్ ఉల్లంఘనలపై సర్కిల్-59 సిఎంసి అధికారుల నిర్లక్ష్యమా..? సహకారమా..? అన్న ప్రశ్నలు లేవనెత్తుతోంది..
జూలై 7న సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఫోన్ వాట్సప్‌కు ఫిర్యాదు చేసినట్లు ఫిర్యాదు దారుడు ఆరోపిస్తున్నారు.. అయినా పట్టించుకోలేదని 'సర్కిల్-59 హెడ్' స్థానంలో ఉండి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోందని, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. నిర్మాణం తుది దశలో అక్టోబర్ 9న షోకాజ్ నోటీసు సిద్ధం చేసినప్పటికీ..! రోడ్డు కబ్జాదారునికి, ఫిర్యాదు దారునికి 13న(నిన్న) మధ్యాహ్నం నోటీసు జారీచేసి, 14న విచారణకు హాజరు కావాలని, నోటీసులో పేర్కొన్నారు.. ఎక్కడ ఇరుక్కుపోతామోనని ఫోన్‌లకు స్పందించరు..! దుండిగల్ సర్కిల్-59 అధికారుల జవాబుదారీ తనంపై లేవనెత్తుతున్న అనేక ప్రశ్నలు..

---

- దుండిగల్ మండలం బౌరంపేట్‌లో వృద్ధాశ్రమ భూమిపై కబ్జా యత్నాలు..!
- సర్వే నెంబర్ 259లో నాలుగు ఎకరాల భూ వివాదంలో రణరంగం..
- 200 మందికి పైగా వచ్చి దాడి చేశారంటూ సీపీఎం నేతల ఆరోపణ..
- కత్తులు, బీరు సీసాలు, రాళ్లతో దాడి చేశారని.. నలుగురికి గాయాలుగా ఆరోపణ.?
- అధికార కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ అనుచరులుగా ఆరోపణలు..
- నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లతో స్వాధీనం చేసుకునే యత్నం అంటూ విమర్శలు..
- భూమిని కాపాడాలి.. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం డిమాండ్..!
- రెవెన్యూ విచారణ పూర్తయ్యే వరకు భూమిని పరిరక్షించాలని డిమాండ్..
- తగాదా తేలేదాక ఇరువర్గాలు వివాదాస్పద భూమిలోకి వెళ్ళొద్దని పోలీసుల ఆంక్షలు..
- లా అండ్ ఆర్డర్‌ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని దుండిగల్ సిఐ హెచ్చరిక..

# వృద్ధాశ్రమ భూమిపై గూండాగిరి..? కబ్జా యత్నం ఎవరిదో..?

- నాలుగు ఎకరాల భూమిపై కబ్జాదారుల కన్ను..? ప్రశ్నించిన వారిపై దాడి..?
- వృద్ధుల ఆశ్రమం స్థలం కాపాడటానికి కామ్రేడ్‌లు రంగంలోకి దిగి నిరసన..



-5 లో

# ఎల్బీనగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కేంద్రం ఆమోదం

- మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి పరిధిలోని ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

-6 లో



# త్వరలో హైదరాబాద్‌లోనూ మార్చ్.. సభ

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించేవరకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఉద్యమం ఆగదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఢిల్లీలోని రాహుల్‌గాంధీ నివాసంలో మంగళవారం సాయంత్రం జరిగిన హై టీ భేటీలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వెల్లడించారు. "సీఈసీ నిర్వాకం వల్ల అర్హులైన ఓట్లను అన్యాయంగా తొలగిస్తున్నారు. గతంలో జరిగిన పశ్చిమ బెంగాల్, బిహార్, మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచే అవకాశం లేని

-6 లో

# అక్రమ నిర్మాణం పూర్తయ్యేదాకా నిద్రపోయారా..?


రోడ్డు ఆక్రమించి నిర్మాణం జూలై నెలలో.. (ఫైల్‌ఫోటో)..


రోడ్డు ఆక్రమణ ఈ ఫైల్‌ఫోటో లో చూడవచ్చు..(ఫైల్‌ఫోటో)







**సిఎంసి బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 13:**

**రోడ్డు ఆక్రమణలు, భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనలను అడ్డుకోవాల్సిన మున్సిపల్ అధికారులే మౌనం వహిస్తే..! ప్రజాప్రయోజనాలకు భద్రత ఏది..? అక్రమ నిర్మాణాలను మొగ్గలోనే తుంచేయాల్సిన, అడ్డుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ విభాగం.. ఫిర్యాదులు అందినప్పటికీ సకాలంలో స్పందించకపోతే ఏవిధంగా భావించాలి..?నిబంధనలను ఉల్లంఘించే వారికి పరోక్షంగా అవకాశం కల్పించినట్లే కాదా..? సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, దుండిగల్ సర్కిల్-59, బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలో రోడ్డు ఆక్రమణ, సెట్‌బ్యాక్‌ల ఉల్లంఘనలపై చోటుచేసుకున్న పరిణామాలు ఇప్పుడు దుండిగల్ సర్కిల్-59, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) అధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.. నిర్మాణం ప్రారంభ దశలోనే ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఫిర్యాదు దారులు ఆరోపిస్తుండగా..! జి౦2 నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకున్న తర్వాత షోకాజ్ నోటీసులు జారీ చేయడం అనేక అనుమానాలకు తావిస్తోందని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి..**

వెనుకటికి ఓ సామెత ఉండేది.. "నిద్రపోతున్న" వారిని లేపడం పెద్ద కష్టమేమి కాదు- కానీ "నిద్రపోతున్నట్టు" నటించేవారిని మేల్కొపలడమే కష్టం.. ఈ నానుడిలో రెండవది దుండిగల్ సర్కిల్-59 సిఎంసి అధికారులకు సరిగ్గా సరిపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. మరోవైపు సంబంధిత రోడ్డు ఆక్రమణకు, నిబంధనల ఉల్లంఘనకు తగ్గట్టుగా ఎవరి స్థాయిలో వారికి ముడుపులు ముట్టాయని, అందుకే ఈ షోకాజ్ నోటీసుల జారీ ప్రక్రియలో జాప్యానికి ప్రధాన కారణంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.. నోటీసులు ఇచ్చినప్పటికీ శాశ్వత చర్యలు చేపట్టే వరకు సందేహమేనన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. రోడ్డు 7 అడుగుల ఆక్రమణ.. సెట్‌బ్యాకులు(30 ఫీట్ల రోడ్డుకు లోబడి) మొత్తం మరో 7.5 అడుగులు, దాదాపు 50 ఫీట్ల పొడవున ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు దారుడు ఆరోపిస్తున్నారు.. దుండిగల్ సర్కిల్‌లో అక్రమ కట్టడాలపై అధికారుల ట్రాక్ రికార్డు అట్లుంది మరి.. అనుమానించక తప్పదని సర్వత్రా విమర్శలు ఉన్నాయి..

## నోటీసుతో సరిపెడతారా..? చర్యలు తీసుకుంటారా..?

ప్రస్తుతం జారీ చేసినది షోకాజ్ నోటీసు మాత్రమేనని.. ఇది తుది కూల్చివేత ఉత్తర్వు కాదని నోటీసులో పేర్కొన్నారు.. సంబంధిత వ్యక్తులు తమ వివరణ, ఆధార పత్రాలు సమర్పించిన తర్వాత అధికారులు వాటిని పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.. అయినప్పటికీ, నోటీసులో అనధికార నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని స్పష్టంగా ఆదేశించారు.. ఈ నేపథ్యంలో, నిర్మాణ పనులు నిజంగానే నిలిపివేశారా..? అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారా..? రోడ్డు హద్దులను కొలిచారా..? సెట్‌బ్యాక్‌ల ఉల్లంఘనలను నమోదు చేశారా..? అనే అంశాలపై స్పష్టత అవసరం.. కేవలం నోటీసు జారీ చేసి చేతులు దులుపుకుంటే ఫిర్యాదుదారుల సందేహాలు మరింత పెరిగే అవకాశం ఉంది.. జూలై నుంచే ఫిర్యాదులు అందాయని చెబుతున్న తరుణంలో, అప్పటి నుంచి ఇప్పటివరకు అధికారుల సహకార ఘనకార్యం తెలిసిందే.. అందుకే సంబంధిత నిర్మాణానికి షోకాజ్ నోసులతో సరిపెడతారా..? పారదర్శకంగా చర్యలు తీసుకుంటారా..? అంటూ ఫిర్యాదు దారుడు ప్రశ్నిస్తున్నారు..

## జి+2 నిర్మాణం పూర్తయ్యాక షోకాజ్ నోటీసులా..?

ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం షోకాజ్ నోటీసు జారీ చేసిన సమయం.. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ సర్కిల్–59 టౌన్ ప్లానింగ్ విభాగం 09–10–2026 తేదీన నోటీసు సిద్ధం చేసినట్టు ఉంది.. నోటీసు జారీ ప్రక్రియ మాత్రం, అక్టోబర్ 13న, జారీ చేసినట్టు తెలుస్తోంది.. నోటీసు నంబర్ TPS/DUND/C-59/CMC/2026గా ఉంది. నోటీసులోని వివరాల ప్రకారం.. దుండిగల్ గండిమైసమ్మ మండలం, బహదూర్‌పల్లి గ్రామ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీ, సర్వే నంబర్ 134లోని ప్లాట్ నెంబర్: 31లో రోడ్డు ఆక్రమణ ఉత్తర వైపు భాగానికి సంబంధించినది, భవన నిర్మాణ సెట్‌బ్యాక్‌ల ఉల్లంఘనలు, రోడ్డు ఆక్రమణ అంశాలను అధికారులు స్పష్టంగా ప్రస్తావించారు.. వాల్లేపు రవి శంకర్ తదితరులకు ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.. అనుమతించిన గ్రౌండ్ ప్లస్ రెండు పై అంతస్తుల (జి+2) నిర్మాణ పరిమితుల్లో భవనం ఉన్నప్పటికీ..! సెట్‌బ్యాక్‌ల విషయంలో అనధికారికంగా మార్పులు చోటుచేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అధికారులు నోటీసులో పేర్కొన్నారు.. అనుమతించిన నిర్మాణాన్ని మీరి సెట్‌బ్యాక్ నిబంధనలను ఉల్లంఘించారన్న అంశంపై అధికారులు వివరణ కోరారు..అయితే, జూలై 7 నుంచే ఫిర్యాదులు అందాయని ఫిర్యాదుదారులు చెబుతున్న నేపథ్యంలో, అక్టోబర్ 9న మాత్రమే నోటీసుల ప్రస్తావన ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. అక్రమార్కులతో ఏమైన ఒప్పందం కుదుర్చుకున్నారా..? ఫిర్యాదులపై వెంటనే అధికారులు ఎందుకు స్పందించలేదు..? ప్రశ్నలు లేవనెత్తుతోంది..




## ప్రజావాణి ఫిర్యాదుతో.. కదిలిన యంత్రాంగం..?

గత జూలై 7వ తేదీ నుంచి డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదులు అందినా, నిర్లక్ష్యం వహించిన అధికారులు ప్రజావాణి ఫిర్యాదు అధికారులకు మొట్టి కాయలు వేసినట్టు అయింది కాబోలు.. షోకాజ్ నోటీసులో పేర్కొన్న రిఫరెన్స్ ప్రకారం, గడ్డం శ్రీనివాసు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నెంబర్ 2809266169937, తేదీ 28-09-2026. గ్రీన్‌హిల్స్ కాలనీ, రోడ్ నంబర్-1 వద్ద రోడ్డు ఆక్రమణపై తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు నోటీసులో ఉంది.. దీంతో ఈ వ్యవహారం కేవలం నిర్మాణ అనుమతులకు సంబంధించిన అంశంగానే కాకుండా, కాలనీలోని రహదారి వినియోగం, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన స్థలం పరిరక్షణకు సంబంధించిన అంశంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది.జూలై 7 నుంచే ఫిర్యాదులు చేశామని ఫిర్యాదుదారులు చెబుతున్నప్పటికీ, సెప్టెంబర్ 28న ప్రజావాణి ఫిర్యాదు నమోదై, అక్టోబర్ 9న షోకాజ్ నోటీసు జారీ కావడం వెనుక ఉన్న పరిపాలనా ప్రక్రియను అనుమానించాల్సిన సందర్భంగా ఆరోపిస్తున్నారు..



దుండిగల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన స్క్రీన్ షాట్‌లు..

## జూలై 7 నుంచే ఫిర్యాదులు.. అధికారుల స్పందన ఏది..?

గ్రీన్‌హిల్స్ హౌసింగ్ కాలనీలోని రోడ్డు ఆక్రమణ, నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా సెట్‌బ్యాక్‌ల స్థలాన్ని ఆక్రమిస్తున్నారనే అంశాలపై జూలై 7 నుంచే దుండిగల్ సర్కిల్-59 డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినట్లు ఫిర్యాదు దారులు చెబుతున్నారు. నిర్మాణం పునాదుల దశలో ఉన్నప్పుడే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ, సంబంధిత టౌన్‌ప్లానింగ్ విభాగం, చర్యలు తీసుకోలేదన్నది వారి ప్రధాన ఆరోపణ.. అనుమతులు మంజూరు చేసిన అధికారులు, సాధారణంగా నిర్మాణం ప్రారంభ దశలోనే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, అనుమతులకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.. ఇక్కడ అందుకు భిన్నంగా ఉంది.. ముఖ్యంగా రోడ్డు ఆక్రమణకు సంబంధించిన ఫిర్యాదులు అందినప్పుడు సంబంధిత రికార్డులు, రహదారి హద్దులు, నిర్మాణ అనుమతులను పరిశీలించడం అధికారుల బాధ్యత.. అయితే, ఫిర్యాదు దారుల వాదన ప్రకారం.. నిర్మాణం పునాదుల దశ నుంచి పై అంతస్తుల వరకు కొనసాగుతున్నప్పటికీ అధికారులు జోక్యం చేసుకోలేదు. దీంతో నిర్మాణం పూర్తయ్యే వరకు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేశారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ప్రారంభంలోనే స్పందించి ఉంటే వివాదం ఈ స్థాయికి చేరుకునేది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు..

- దుండిగల్ మండలం బౌరంపేట్‌లో వృద్ధాశ్రమ భూమిపై కబ్జా యత్నాలు..!
- సర్వే నెంబర్ 259లో నాలుగు ఎకరాల భూ వివాదంలో రణరంగం..
- 200 మందికి పైగా వచ్చి దాడి చేశారంటూ సీపీఎం నేతల ఆరోపణ..
- కత్తులు, బీరు సీసాలు, రాళ్లతో దాడి చేశారని.. నలుగురికి గాయాలుగా ఆరోపణ.?
- అధికార కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ అనుచరులుగా ఆరోపణలు..
- నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లతో స్వాధీనం చేసుకునే యత్నం అంటూ విమర్శలు..
- భూమిని కాపాడాలి.. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం డిమాండ్..!
- రెవెన్యూ విచారణ పూర్తయ్యే వరకు భూమిని పరిరక్షించాలని డిమాండ్..
- తగాదా తేలేదాక ఇరువర్గాలు వివాదాస్పద భూమిలోకి వెళ్ళొద్దని పోలీసుల ఆంక్షలు..
- లా అండ్ ఆర్డర్‌ను అతిక్రమిస్తే చర్యలు తప్పవని దుండిగల్ సిఐ హెచ్చరిక..

## సీపీఎం నాయకుల ప్రధాన డిమాండ్లు..

- పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వృద్ధాశ్రమ భూమిని తక్షణమే పరిరక్షించాలి.
- దాడికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
- గాయపడిన కార్యకర్తలకు న్యాయం చేయాలి.
- సర్వే నంబర్ 259లోని నాలుగు ఎకరాల భూమిపై రెవెన్యూ విచారణను పారదర్శకంగా పూర్తి చేయాలి.
- నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌ల సృష్టిపై వచ్చిన ఆరోపణలను సమగ్రంగా విచారించాలి.
- భూమి యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకు బలవంతపు స్వాధీన ప్రయత్నాలను అడ్డుకోవాలి.






# వృద్ధాశ్రమ భూమిపై గూండాగిరి..?

# కబ్జా యత్నం ఎవరిదో..?

- నాలుగు ఎకరాల భూమిపై కబ్జాదారుల కన్ను..? ప్రశ్నించిన వారిపై దాడి..?
- వృద్దుల ఆశ్రమం స్థలం కాపాడటానికి కామ్రేడ్‌లు రంగంలోకి దిగి నిరసన.

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 13:** పేద ప్రజలకు సేవలందించాలనే లక్ష్యంతో వృద్ధాశ్రమం నిర్మించేందుకు పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ కొనుగోలు చేసిన నాలుగు ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సీపీఎం నాయకులు ఆరోపించారు.. ఈ భూమిని సందర్శించేందుకు వెళ్లిన ట్రస్ట్ సభ్యులు, సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులపై దాడి జరిగిందని పేర్కొంటూ ఘటనను తీవ్రంగా ఖండించారు.. భూమి హక్కులపై రెవెన్యూ అధికారులు (ఆర్డీవో వద్ద) విచారణ కొనసాగుతున్న సమయంలోనే దాడికి పాల్పడటం, భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు జరగడం ఆందోళనకరమని వారు వ్యాఖ్యానించారు. వివాదాస్పద భూమిని తక్షణమే పరిరక్షించి, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. దుండిగల్-గండిమైసమ్మ మండలం, బౌరంపేట్ కమాన్ నుంచి గండిమైసమ్మ ప్రధాన రహదారి మీదుగా బహదూర్‌పల్లి చౌరస్తాకు వెళ్లే మార్గంలో కుడివైపున ఉన్న సర్వే నెంబర్ 259లోని నాలుగు ఎకరాల భూమిపై ఈ వివాదం నెలకొంది.. ఈ భూమిని పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వృద్ధాశ్రమ నిర్మాణం కోసం కొనుగోలు చేసిందని సీపీఎం నాయకులు తెలిపారు. పేదలు, నిరాశ్రయులైన వృద్ధులకు ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో ఈ భూమిని వినియోగించాలనుకున్నట్లు పేర్కొన్నారు. అలాంటి ప్రజోపయోగ కార్యక్రమానికి కేటాయించిన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు..

## 200 మందికి పైగా దాడి చేశారంటూ ఆరోపణ..

భూమిని సందర్శించేందుకు వెళ్లిన ట్రస్ట్ సభ్యులు, సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకులపై ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అనుచరులుగా పేర్కొంటున్న వ్యక్తులు దాడికి పాల్పడ్డారని సీపీఎం నాయకులు ఆరోపించారు.. సుమారు 200 మందికి పైగా వ్యక్తులు భూమిలోకి ప్రవేశించి కత్తులు, బీరు సీసాలు, రాళ్లతో దాడి చేసినట్లు తెలిపారు. భూమి తమదేనని, ఎందుకు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించిన వారిపై దాడి జరిగిందని పేర్కొన్నారు.. ఈ ఘటనలో పలువురు గాయపడగా, నలుగురు కార్యకర్తలు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని వెల్లడించారు.

ప్రజోపయోగ అవసరాల కోసం ఉద్దేశించిన భూమి విషయంలో తమ హక్కులను ప్రశ్నించిన వారిపై దాడి చేయడం సరైనది కాదని నాయకులు పేర్కొన్నారు. భూమి యాజమాన్యంపై వివాదం ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాల్సి ఉండగా, దాడులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు..






## నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లపై ఆరోపణలు.!

సర్వే నంబర్ 259లోని భూమికి సంబంధించి జిల్లా రెవెన్యూ అధికారుల వద్ద విచారణ కొనసాగుతోందని సీపీఎం నాయకులు తెలిపారు. విచారణ పూర్తికాకముందే నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లు సృష్టించి భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.. ఈ వ్యవహారంలో ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీకి చెందిన అనుచరులుగా పేర్కొంటూ ఆరోపించారు. భూమి యాజమాన్యంపై రెవెన్యూ అధికారులు తుది స్పష్టత ఇచ్చే వరకు ఎవరూ బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భూమికి సంబంధించిన పత్రాలు, పాస్‌బుక్‌లు పరిశీలించి, వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు..

## ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి..

ఈ ఘటనపై సీపీఎం రాష్ట్ర నాయకులు డి.జి. నరసింహారావు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం తీవ్రంగా ఖండించారు. పేద ప్రజల సంక్షేమం కోసం వృద్ధాశ్రమం నిర్మించాలనే లక్ష్యంతో కొనుగోలు చేసిన భూమిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. భూమి వివాదంపై రెవెన్యూ విచారణ పారదర్శకంగా జరగాలని, విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి వివాదాస్పద చర్యలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. దాడిలో గాయపడిన కార్యకర్తలకు న్యాయం చేయడంతోపాటు, ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమి కబ్జా ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నకిలీ పత్రాలు, పాస్‌బుక్‌లు సృష్టించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. పేద ప్రజలకు ఉపయోగపడాల్సిన వృద్ధాశ్రమ భూమి వివాదాన్ని.. రాజకీయ, భూ యాజమాన్య వివాదంగా మారకుండా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని సీపీఎం నాయకులు కోరారు. రెవెన్యూ విచారణ ద్వారా భూమి హక్కులపై స్పష్టత తీసుకురావడంతోపాటు, దాడి ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ సభ్యులు శ్రీరాములు, చౌదరి, సూర్యప్రకాష్, సోమిరెడ్డి, వెంకటరామయ్యతోపాటు సీపీఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఏ. అశోక్, జి. శ్రీనివాసులు, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరామయ్య, వెంకన్న, లక్ష్మణ్, నరేష్, లింగస్వామి, శంకర్, రాథోడ్ సంతోష్, శ్రీనివాస్ తదితర జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.







# ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

**హైదరాబాద్ , అక్టోబరు 13 పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫార్ములా-ఈ రేస్ నిధుల మళ్లింపు వ్యవహారంలో చట్టపరమైన ఉచ్చు బిగుసుకుంటున్న వేళ.. ఆయన సరికొత్త న్యాయపోరాటానికి తెరలేపారు. ఏసీబీ నమోదు చేసిన చార్జ్‌షీట్ నుంచి తన పేరును పూర్తిగా తొలగించాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. రూ. 55 కోట్ల హెచ్ఎండీఏ నిధులను విదేశీ సంస్థకునిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారన్న అభియోగాలపై దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కొట్టివేయాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌పై విచారణను నవంబర్‌కువాయిదా వేసింది.అయితే, ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ హైకోర్టుతో పాటు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వరకు వెళ్లి చుక్కెదురు చూసిన తర్వాత.. మళ్లీ నాంపల్లి కోర్టులో డిశ్చార్జ్‌పిటిషన్ వేయడం ఎంతవరకు చెల్లుబాటు అవుతుందనే చర్చ మొదలైంది. భారత న్యాయవ్యవస్థలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని వేసే క్వాష్ పిటిషన్ పరిధి వేరు.. చార్జ్‌షీట్ దాఖలయ్యాక వేసే డిశ్చార్జ్ పిటిషపూర్తిగా వేరు. గతంలో కేటీఆర్ సుప్రీంకోర్టు వరకు వెళ్ళింది కేవలం ఏసీబీ నమోదు చేసిన ప్రాథమిక ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలన్న అభ్యర్థనతో మాత్రమే.అప్పట్లో దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని,నేరం జరిగిందా లేదా అన్నది తేలడానికి దర్యాప్తును ఆపలేమని స్పష్టం చేస్తూ హైకోర్టు, సుప్రీంకోర్టులు ఆ క్వాష్ పిటిషన్లను కొట్టివేశాయి. అయితే, ఇప్పుడు ఏసీబీ తన



సమగ్ర విచారణను పూర్తి చేసి తుదిచార్జ్‌షీట్‌ను కోర్టు ముందుంచినందున, చట్టపరంగా నిందితుడికి ట్రయల్ ప్రారంభం కాకముందే డిశ్చార్జ్ పిటిషన్ వేసే సంపూర్ణ హక్కు ఉంటుందని లీగల్ ఎక్స్‌పర్ట్స్ స్పష్టం చేస్తున్నారు.డిశ్చార్జ్ పిటిషన్‌లోకేటీఆర్ లేవనెత్తే ప్రధాన వాదనలు సాంకేతిక, విధానపరమైన అంశాల చుట్టూ తిరగనున్నాయి. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ అనేది రాష్ట్ర ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమేతప్ప, అందులో వ్యక్తిగత అవినీతి లేదా క్విడ్ ప్రో కో లేదని ఆయన న్యాయవాదులు వాదించనున్నారు. ప్రాథమిక ఆధారాలు లేవని, అలాంటప్పుడు తనను విచారణకు పంపడం నిరర్థకమని కేటీఆర్‌వాదించవచ్చు. న్యాయస్థానం నిందితులపై అభియోగాలు నమోదు చేయడానికి ముందే.. ఈ పత్రాల ఆధారంగా తనను కేసు నుంచి విముక్తి చేయాలని కోరడం ఒక వ్యూహాత్మక అస్త్రం. కేటీఆర్‌కు ఊరటలభించడం అంత సులభం కాకపోవచ్చు. డిశ్చార్జ్ పిటిషన్ దశలో న్యాయస్థానం సాక్ష్యాధారాల లోతుల్లోకి వెళ్లి వాటి బలాబలాలను నిర్ణయించదు. ప్రాథమికంగా అనుమానం లేదా ఆధారాలు ఉంటే కేసునుట్రయల్‌కు పంపించడానికే మొగ్గు చూపుతుంది. గవర్నర్ ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వడం, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డులు చార్జ్‌షీట్‌లో ఉండటం ఏసీబీకి కలిసివచ్చే అంశాలు.

# దాదాపు 1.42 లక్షల ఫ్లాట్లు

**హైదరాబాద్ , అక్టోబరు 13 పెన్ పవర్:** వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒకవైపు రికార్డు స్థాయిలో కొత్త ప్రాజెక్టుల ప్రారంభం కొనసాగుతుండగానే, మరోవైపు అమ్ముడుపోని ఇళ్ల సంఖ్య ఆందోళనకర స్థాయికి చేరుకుంది.ప్రముఖ రియల్ ఎస్టేట్ డేటా అనాసిస్ సంస్థ క్రి మ్యాట్రిక్స్' విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, భాగ్యనగరంలో కొత్త ఫ్లాట్ల లాంచ్‌లు ఏకంగా 120 శాతం పెరిగినప్పటికీ... మార్కెట్లో దాదాపు 1.42లక్షల ఫ్లాట్లు కొనుగోలుదారులు లేక అమ్ముడుపోకుండా మిగిలిపోయాయని సంచలన విషయాలు వెల్లడించింది.నగరంలో ముఖ్యంగా గచ్చిబౌలి, తెల్లాపూర్, కోకాపేట, ఇతర పశ్చిమ నగర పరిసరాల్లో లగ్జరీ,హై-రైజ్ ప్రాజెక్టులను బిల్డర్లు భారీగా మార్కెట్లోకి తీసుకొచ్చారు. అయితే, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు , ఐటీ రంగానికి చెందిన నియామకాల మందగమనం వల్ల ప్రాథమిక కొనుగోలుదారైన ఐటీ ఉద్యోగులనుంచి కొనుగోలు వేగం ఆశించిన స్థాయిలో లేకపోవడమే ఈ ఇన్వెంటరీ పెరిగిపోవడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రాజెక్టులను వేగంగా ప్రారంభించడం, భూముల ధరలు అమాంతంపెరగడం వల్ల బిల్డర్లు సరఫరాను విపరీతంగా పెంచేసినప్పటికీ, దానికి తగినట్లుగా డిమాండ్ పుంజుకోకపోవడంతో ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది ప్రాజెక్టులు నిర్మిస్తున్న డెవలపర్లపై ఆర్థిక భారంగా మారడంతో పాటు, భవిష్యత్తులో ధరల స్థిరీకరణకు లేదా కొత్త లాంచ్‌ల నెమ్మదించడానికీ దారితీసే అవకాశాలు ఉన్నాయి.అయితే, రాత్రికి రాత్రే ఇళ్లు అమ్ముడుపోకపోవడం వల్ల క్రమంగా మార్కెట్‌కొనుగోలుదారుల అనుకూల మార్కెట్ గా మారే అవకాశం ఉందని మార్కెట్ రంగానికి చెందిన భావిస్తున్నారు. బిల్డర్లు నిల్వ ఉన్న ఇన్వెంటరీని వదిలించుకునేందుకు ప్రాజెక్టుల ధరలను స్థిరీకరించడం,సడలింపులు ఇవ్వడం లేదా నూతన ఆఫర్లు ప్రకటించడం ద్వారా రాబోయే రోజుల్లో కొనుగోలుదారులను ఆకర్షించేందుకు వ్యూహాలు మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. విపరీతంగా కొత్త ప్రాజెక్టులుప్రారంభమై, అమ్ముడుపోని ఇళ్లు లేదా ఫ్లాట్ల సంఖ్య భారీగా పేరుకుపోయిన ప్రాంతాల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టడం తీవ్ర రిస్క్‌తో కూడుకున్న పని. ఇన్వెంటరీ ఎక్కువగా ఉన్న ఏరియాల్లో డెవలపర్లు సేల్స్‌కోసం ధరలను తగ్గించడమో లేదా నిలకడగా ఉంచడమో చేయాల్సి వస్తుంది. దీనివల్ల రీసేల్ మార్కెట్‌లో ప్రాపర్టీని అమ్మాలనుకున్నప్పుడు సరైన కొనుగోలుదారులు లభించక, ఆస్తి నామ్‌కేవాస్తేగామిగిలిపోయి పెట్టుబడి లాక్ అయిపోయే ప్రమాదం ఉంది.దీనికి భిన్నంగా... కొత్త లాంచ్‌లు తక్కువగా ఉండి, కొనుగోలుదారుల డిమాండ్ నిరంతరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకోవడం ద్వారా వేగవంతమైన క్యాపిటల్ అప్రిషియేషన్ సాధించవచ్చు. ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్న ఐటీ, కమర్షియల్ కారిడార్లు, మౌలిక వసతులు వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో అబ్సార్షన్ రేట్ ఎక్కువగాఉంటుంది. ఇక్కడ ఆస్తులకు స్థిరమైన గిరాకీ ఉండటమే కాకుండా అద్దె ఆదాయం, అత్యవసర వేళల్లో రీసేల్ లిక్విడిటీ తక్షణమే లభిస్తాయి.అందుకే తెలివైన ఇన్వెస్టర్లు ప్రకటనలు, ఆకర్షణీయమైన ఆఫర్లనుచూసి భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోకుండా... మార్కెట్ డేటా, ఇన్వెంటరీ నివేదికలను క్రమం తప్పకుండా విశ్లేషిస్తారు. మార్కెట్లో సరఫరా కన్నా డిమాండ్ బలంగా ఉన్న ఏరియాలను గుర్తించి పెట్టుబడిపెట్టడమే రియల్ ఎస్టేట్‌లో నష్టాల బారి నుండి కాపాడుకుంటూ సురక్షితమైన ఆర్థిక వృద్ధిని సాధించేందుకు మార్గం.

# జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు..

**సంగారెడ్డి, అక్టోబరు 13 పెన్ పవర్:** తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం తీవ్రమైన వలసల సంక్షోభంతో అల్లాడుతోంది. వర్షాలు లేకపోవడం, కరెంటు కోతలతో పంటలు ఎండిపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలుకరువవడంతో వేలాది మంది గిరిజన కుటుంబాలు పొట్టకూటి కోసం వలస బాట పడుతున్నాయి. పిల్లా జెల్లలతో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లపై సాగే ఈ వలసలు "బండి వెనక బండి కట్టి" అనే చైతన్య గీతికనుగుర్తుకు తెస్తున్నాయి. తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఈ వలసల విపత్తుకు కళ్లెం వేయలేకపోవడం ప్రభుత్వాల వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 167 రెవెన్యూగ్రామాలు, 218 తండాలు ఉన్నాయి. సుమారు 70 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. స్థానికంగా ఉపాధి లేకపోవడంతో, ప్రతి ఏటా చెరుకు కోత సీజన్ వచ్చిందంటే చాలు, తండాలు ఖాళీ అవ్వాల్సిందే.వృద్ధులు, చదువుకుంటున్న పిల్లలు తప్ప మరెవరూ కనిపించరు. కొందరు తమ పిల్లలను బడి మాన్పించి మరీ తమతో పాటు వలసకు తీసుకువెళు_న్నారు. చక్కెర కర్మాగారాలు తెరుచుకునే సమయంలో, దళారుల ద్వారా ముందే అడ్వాన్సులు తీసుకుని కుటుంబాలతో సహా వలస వెళ్తుంటారు. నారాయణఖేడ్ గిరిజనులది ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయం. వర్షాలు సక్రమంగా పడకపోవడం, ఉన్న కొద్దిపాటిభూమిలో పంటలు వేసినా కరెంటు సమస్యలు, వాతావరణ పరిస్థితులు తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. దీనితో చేతినిండా పనిలేక, అప్పుల పాలై, బతుకు దెరువు కోసం వలసలుఅనివార్యమవుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు."మాకు ఏమీ లేవు. నీళ్లు బారట్లేదు. పొలాలు ఎండిపోతున్నాయి. 70 సంవత్సరాల వయసులో కూడా నేను చెరుకు కొట్టడానికి వెళ్తున్నాను.ఇక్కడ ఫ్యాక్టరీ లేదు, ఏదీ లేదు. మాకు తినడానికి కూడా లేవు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సమస్యలు వానాకాలంలోనూ, ఎండాకాలంలోనూ తమను వేధిస్తున్నాయని, అందుకేపిల్లలతో సహా చెరుకు కోతకు వెళు_న్నామని మరొక గిరిజనుడు పేర్కొన్నారు. జహీరాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలకు సైతం ఈ వలసలుసాగుతున్నాయి. వలస వెళ్లిన చోట కొన్నిసార్లు ప్రమాదాల బారిన పడుతున్నామని, అప్పుడు తమ కుటుంబాలు దిక్కు లేకుండా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వలస బాట పట్టినవారంతా వచ్చే ఏడాది మార్చి నాటికి సొంతూళ్లకు చేరుకుంటారు.

ప్రజల ఆశ ఒక్కటే. "ఈ వలసల నివారణ కోసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. మా ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు చొరవ తీసుకొనిపరిశ్రమలు ఏర్పాటు చేసి తక్షణమే నివారణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. మాకు స్థానికంగా జీవనోపాధి కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటాం" అని తండావాసులుప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి సరైన మద్దతు లేకపోవడం నారాయణఖేడ్ గిరిజనుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చుతోంది. ఈ సంక్షోభంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, దీర్ఘకాలిక పరిష్కారాలను కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హైదరాబాద్ రవాణా ముఖచిత్రంలో భారీ మార్పులు!

**హైదరాబాద్ , అక్టోబరు 13 పెన్ పవర్:** మెట్రో నగరాలలో ట్రాఫిక్ రద్దీ పెద్ద సమస్యగా మారింది. నగరాల సుందరీకరణ, ప్రయాణ సౌలభ్యం కోసం ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి. అయితే.. క్షేత్రస్థాయి పరిస్థితులు, వ్యయనియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కొన్ని ప్రాజెక్టులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. తాజాగా హైదరాబాద్ లో అత్యంత రద్దీ ప్రాంతమైన కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టాల్సిన ఫ్లైఓవర్లు,

అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళికలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ పలు మార్పులు చేసింది.గతంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, కేబీఆర్ పార్క్ చుట్టూ దాదాపు రూ.1,090 కోట్ల వ్యయంతో ఏడుఅండర్‌పాస్‌లు, ఏడు ఫ్లైఓవర్లను నిర్మించాలని నిర్ణయించారు. అయితే.. నగరంలో మారుతున్న ట్రాఫిక్ అవసరాలు, స్థానిక భౌగోళిక పరిస్థితులు, వ్యయ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుల

రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.కొత్తప్రణాళికల ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్కంజా ఇంజనీరింగ్ కాలేజీ వరకు రూ.715.16 కోట్ల అంచనా వ్యయంతో సరికొత్త స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన బంజారాహిల్స్ నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద 2-లేన్ సింగిల్ వే ఫ్లైఓవర్, టీవీ9 జంక్షన్ వద్ద అండర్‌పాస్‌లు వంటి అనేక పనులను రద్దు చేశారు. ఈ మార్పుల వల్ల గతంలో కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్‌కుఇచ్చిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌ను రద్దు చేశారు. అంతేకాక, ఆ ఏజెన్సీ చెల్లించిన డిపాజిట్లను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు.మొత్తం ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విభజించి పనులను వేగవంతం చేయాలని కమిటీ భావిస్తోంది. ప్యాకేజీ-1 పరిధిని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ముగ్ధ జంక్షన్ వరకు స్టీల్ ఫ్లైఓవర్‌గా మార్చాలని నిర్ణయించారు. గతంలో రూ.580 కోట్లుగా అంచనా వేసిన ఈ ప్రాజెక్టు వ్యయాన్నిసవరిస్తూ, రూ.365.85 కోట్లకు కుదించారు. అలాగే రోడ్డు నంబర్-45 జంక్షన్, ఫిలింనగర్ జంక్షన్ ప్రాంతాల్లోని పనుల ప్రణాళికను కూడా మార్చారు.ప్యాకేజీ-2 కింద ముగ్ధ జంక్షన్ నుంచి ముఫ్కంజాకాలేజీ వరకు, బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1కి అనుసంధానించే రాంపుతో కూడిన స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. రూ.510 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.349.31కోట్లకు సవరించారు. ఈ రెండు ప్యాకేజీల నిర్మాణ పనులను ప్రస్తుతం మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది.కేవలం రవాణా రంగానికేకాకుండా, నగరంలోని ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా స్టాండింగ్ కమిటీ పెద్దపీట వేసింది. ఆరాంఘర్ -- జూపార్కు మార్గంలో 6-లేన్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి రూ.799.74 కోట్ల సవరించిన అంచనాలను ఆమోదించారు. అలాగే ఒవైసీ హాస్పిటల్, బహాదుర్‌పురా జంక్షన్ల వద్ద మల్టీలెవెల్ ఫ్లైఓవర్ల కోసం రూ.161 కోట్లు కేటాయించారు. మరోవైపు, జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ,డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ, ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించారు. చింతల్ చెరువుకు రూ.20 కోట్లు, రాంపల్లి చెరువు అభివృద్ధికి రూ.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా జలవనరుల పరిరక్షణకు పెద్దపీట వేసినట్లైంది.

# ఎల్బీనగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కేంద్రం ఆమోదం

-3 పేజి తరువాయి

వెల్లడించారు. ఢిల్లీలో మంగళవారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులు కలిసి రాష్ట్రంలోని ప్రాజెక్టులపై చర్చించారు. 'ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్న కారణంగా

ఎల్బీనగర్-హయత్‌నగర్ కారిడార్ ప్రాజెక్టును తక్షణమే చేపట్టాలి. హైదరాబాద్-శ్రీశైలం ఎన్‌హెచ్-765పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కొత్త డీపీఆర్ సిద్ధం చేయాలి. రాష్ట్రంలో 34 రహదారి పనులకు సీఆర్ఐఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయాలి. నవంబరు 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో జరిగే ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సమావేశానికి హాజరు కావాలి' అని మంత్రులు విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల వద్ద కృష్ణానదిపై నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణ పనుల శంకుస్థాపనకు రావడానికి అంగీకరించారని భేటీ అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.

# త్వరలో హైదరాబాద్‌లోనూ మార్చ్.. సభ

-3 పేజి తరువాయి

అభ్యర్థులూ విజయం సాధించారు. సర్ ప్రక్రియలో కేవలం లౌకికవాద ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది" అని ఆరోపించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఇండియా కూటమి రాష్ట్రాలవారీగా సర్‌పై ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసే దిశగా సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోనూ త్వరలో పెద్ద మార్చ్, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**సవాల్‌కు కట్టుబడి ఉన్నాం..**

**-మంత్రి పొన్నం**

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఓట్ల తొలగింపుపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావుకు విసిరిన సవాల్‌కు తాము కట్టుబడి ఉన్నామన్నారు. సర్ పేరుతో రాష్ట్రంలో తొలగించిన ఓట్లను ఆధారాలతో రామచందర్‌రావు ముందుంచుతామని పునరుద్ఘాటించారు. ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. నిరసన తెలిపేందుకు ఉన్న జంతర్‌మంతర్‌ను డీనోటిఫై చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# సన్న బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రణాళికలు

**హైదరాబాద్ , అక్టోబరు 13 పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోనికొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది.ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకుముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధికవిలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.గత సీజన్‌లో తెలంగాణలో 18.5మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగినసన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నులబియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.ఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలోసన్న బియ్యం ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80-82కి చేరింది. 25 కిలోల బస్తా ధరరూ.2,150 సమీపంలో పలుకుతోంది.ఇదే సమయంలో, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సేకరణ వ్యయం అధికంగా ఉండటంతో ఎగుమతుల్లో పోటీని తట్టుకోలేకపోతున్నామని కొందరు మిల్లర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. థాయ్‌లాండ్, వియత్నాం నుంచి తక్కువ ధరకే బియ్యం అందుబాటులో ఉండటం మధ్యప్రాచ్యం, పశ్చిమాఫ్రికా మార్కెట్లలో భారత బియ్యంపై ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు.అయితే, దేశీయ అవసరాలు, రైతుల నుంచి ధాన్యం సేకరణకు తొలి ప్రాధాన్యం ఇస్తూనే ఎగుమతి అవకాశాలను అన్వేషిస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# హైస్పీడ్ రైల్ కారిడార్ల చిచ్చు!

**హైదరాబాద్ , అక్టోబరు 13 పెన్ పవర్:** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ కారిడార్ల వ్యవహారం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ రగడకు కారణమవుతోంది. ఒకవైపు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసి, భూసేకరణకుహడావుడి చేస్తుంటే.. మరోవైపు అలైన్‌మెంట్ ఇంకా ఖరారే కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలు కేవలం సాంకేతిక లోపాలా లేక రాజకీయప్రయోజనాల కోసం చేస్తున్న వ్యూహాలా అనే అనుమానాలకు తావిస్తున్నాయి.తెలంగాణ మీదుగా ముంబై, బెంగళూరు, చెన్నైలకు హైస్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు కోసం గతంలో రైల్వే అధికారులతో అనేకదఫాలు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన రైల్వే అధికారులు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని బహాదూర్‌గూడలో రైల్ హబ్ కోసం 400 ఎకరాలు కేటాయించడాన్నిప్రాథమికంగా ఖరారు చేసుకున్నారు. రాష్ట్ర కేబినెట్ సైతం దీనికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.అంతర్గతంగా మార్గాలను నిర్ణయించుకున్న అధికారులు, హాలియా వంటి పలు ప్రాంతాల్లో ఎరుపు,తెలుపు రంగులతో మార్కింగ్‌లు కూడా చేశారు. తెలంగాణ పరిధిలో ముంబై-పుణే కారిడార్ 93 కిలో మీటర్లు, హైదరాబాద్-బెంగళూరు 205 కిలోమీటర్లు, హైదరాబాద్-చెన్నై 180 కిలోమీటర్ల చొప్పునమార్గాలను ప్రతిపాదించారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పక్కనే వెళ్లేలా సవరణలు కూడా చేశారు. ఇదంతా సజావుగా సాగుతుందనుకున్నతరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ప్రకటన ఈ ప్రణాళికలన్నింటినీ ఒక్కసారిగా గందరగోళంలోకి నెట్టింది.కారిడార్ల అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదని,భూసేకరణ చేయడం నిబంధనలకు విరుద్ధమని కేంద్ర మంత్రి స్పష్టం చేయడం వెనుక రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని,భూముల గుర్తింపు కోసం అధికారులను రంగంలోకి దించడం, దీనివల్ల ప్రజల్లో భయాందోళనలు తలెత్తడం రాజకీయంగా అధికార పార్టీకి ఇరుకును తెస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కింగ్‌లు వచ్చిన తర్వాత,అసలు అలైన్‌మెంట్ ఖరారే కాలేదనడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపాన్ని లేదా రాజకీయ లబ్ధి కోసమే ఉద్దేశపూర్వకంగా చేస్తున్న జాప్యాన్ని ఎత్తిచూపుతోంది.ఒకవైపు అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో తాము వేగంగా అడుగులు వేస్తుంటే, కేంద్రం మాత్రం నిబంధనల పేరుతో బ్రేకులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగాముందుకు వెళ్తే సహించేది లేదనే సంకేతాలను కేంద్రం పంపుతోంది. మొత్తానికి, హైస్పీడ్ రైల్ కారిడార్ల అలైన్‌మెంట్ తకరారు కేవలం సాంకేతిక సమస్య కాస్తా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాజకీయ రగడగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఢిల్లీలో కాంగ్రెస్ నేతలపై లాఠీఛార్జిను ఖండించిన పన్యాల జైపాల్ రెడ్డి



**ఎల్బీనగర్, పెన్ పవర్ అక్టోబర్ 13:** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డికి గాయాలు కావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై లాఠీఛార్జి చేయడం ఆందోళనకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పన్యాల జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం

**హైదరాబాద్ అక్టోబరు 13 పెన్ పవర్:**
తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం అదే స్థాయిలో సక్సెస్ కాలేకపోతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో సరికొత్త సంచలనాలు వస్తాయని ఆశించిన సామాన్య ప్రజలు.. కనీసం గతంలో అందిన సంక్షేమ పథకాలైనా సక్రమంగా అందుతాయా లేదా అనే సందేహంలో పడిపోయారు. గత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉండి, ప్రజల దైనందిన జీవితంలో భాగమైన కొన్ని పథకాలు రేవంత్ రెడ్డి పాలనలో మందగించడం, అసలు అమలు కాకపోవడం ప్రధాన విమర్శలకు దారితీస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమల్లో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో, పాత పథకాల పంపిణీలో సైతం ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి నిబంధనలు లేకుండా లభించిన రైతు బీమా పథకాలు.. కాంగ్రెస్ తెచ్చిన రైతు భరోసా పేరు మార్పుతో పాటు ఆంక్షలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. సాగులో లేని భూములు, గుట్టలకు పెట్టుబడి సాయం కట్ చేస్తామని ప్రకటించినప్పటికీ, అసలైన రైతులకు వానాకాలం, యాసంగి పెట్టుబడి సహాయం అందించడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతోందని ప్రతిపక్షాలు , రైతు సంఘాలు మండిపడుతున్నాయి. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్' పథకాల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు చెక్కులు అందడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అప్లికేషన్లు పెండింగ్‌లో పడిపోయాయని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం తులం బంగారం ఇస్తామని ఎన్నికల వేళ హామీ ఇచ్చినప్పటికీ, పాత ఆర్థిక సహాయం రూ. 1,00,116 అందించడంలోనే నత్తనడక నడవడం ఆర్థిక లోటును తేటతెల్లం చేస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఆర్థిక లోటు, భారీ రుణభారం కారణంగానే సంక్షేమ పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయలేకపోతున్నామని పాలకపక్షం సమర్థించుకుంటున్నప్పటికీ.. ప్రజలకు మాత్రం లబ్ధి వేగంగా అందడం లేదనేది వాస్తవం. బీఆర్ఎస్ హయాంలో లోపాలున్నప్పటికీ పథకాలు నిరంతరాయంగా అందేవని, కానీ ఇప్పుడు నిధుల కొరత సాకుగా చూపి ఆలస్యం చేస్తున్నారనే భావన పల్లెల్లో వ్యక్తమవుతోంది. రాజకీయంగా ప్రత్యర్థులను కార్నర్ చేయడంలోనూ, పట్టు నిలుపుకోవడంలోనూ నిరంతరం బిజీగా ఉంటున్న రేవంత్ రెడ్డి.. గ్రౌండ్ లెవెల్ అడ్మినిస్ట్రేషన్‌పై అదేస్థాయి దృష్టి పెట్టలేకపోతున్నారనేది ఎక్కువ మంది అభిప్రాయం. ప్రతిపక్షాలపై విమర్శలతో సమయం గడపడం కంటే, ప్రజలకు నిత్యావసరాలుగా మారిన సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందిస్తేనే ప్రభుత్వానికి నిజమైన దూకుడు ఇమేజ్ లభిస్తుందని అంటున్నారు.

# మంథనిలో అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులు పట్టివేత

**మంథని, అక్టోబర్ 13 పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కూచిరాజపల్లి వద్ద అక్రమంగా తరలిస్తున్న 11 ఆవులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రెండు చిన్న ట్రాలీలలో ఆవులను కరీంనగర్‌కు తరలిస్తుండగా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.
వివరాల ప్రకారం.. ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ సోమన్న, ఎండీ తుఫాన్ కలిసి 11 ఆవులను రెండు చిన్న ట్రాలీలలో కరీంనగర్‌కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో మంథని పట్టణంలోని కూచిరాజపల్లి వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని పట్టుకున్నారు. పట్టుకున్న ఆవులను, అలాగే నిందితులను తదుపరి విచారణ నిమిత్తం మంథని పోలీసులకు అప్పగించారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్.. రూ.17,300 నగదు స్వాధీనం

**మెదక్, అక్టోబర్ 13: పెన్ పవర్:** మెదక్ జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కూల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 17,300 నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని కూల్చారం గ్రామానికి చెందిన సత్యనారాయణ, శేఖర్, నర్సింలుగా గుర్తించారు. పేకాటకు సంబంధించి కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో పేకాట లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# డబ్బుల కోసం దాచేసి .. దొరికిపోతానని !




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ శివారు కౌకూర్ లో దారుణం జరిగింది. డబ్బుల కోసం ఒక చిన్నారిని కిడ్నాప్ చేసి, ఆ విషయం బయటపడి దొరికిపోతానని భావించి ఐదేళ్ల చిన్నారిని దుర్మార్గుడు హత్య చేశాడు. పోలీసులు ఈ విషయంలో వేగంగా స్పందించి 24 గంటల్లో చేయించారు. 2019లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వలస వచ్చిన సైంటిస్ట్ మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్, డేజీ ఇవాంజెలియా కుటుంబం కౌకూరులోని విల్లా ఆర్కిడ్స్ లో నివసిస్తున్నారు. వీరికి ఐదేళ్ల కుమార్తె ఆరేలియా మోజెస్ ఆలియాస్ మోనుతో పాటు, జేడెన్ అనే కుమారుడు కూడా ఉన్నాడు. బీహార్ రాష్ట్రం నలందా జిల్లాకు చెందిన విక్రమ్ కుమార్ ఈ నెల 6 వరకు అక్కడే సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. అతని ప్రవర్తన సరిగా లేకపోవడంతో విధుల నుంచి తొలగించారు. దీంతో తరచుగా అక్కడి క్లబ్ హౌస్ కు వచ్చే ఐదేళ్ల ఆరేలియాను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అక్టోబరు 10న సైకిల్ తొక్కుతూ క్లబ్ హౌస్ కు వెళ్లిన ఆరేలియాను చాక్లెట్ ఆశ చూపి అక్కడే అండర్ గ్రౌండ్ లోకి తీసుకెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత బాలిక అతని మాట వినకపోవడంతో నైలాన్ తాడు గొంతుకు బిగించి చంపేసాడు. అక్కడే ఉన్న నీళ్లలో రాళ్లు కట్టి శవాన్ని వేశాడు. ఆ తర్వాత చిన్నారి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పాపను విడిచిపెట్టాలంటే రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సీసీ కెమెరాలను పరిశీలించగా పాప గేటెడ్ కమ్యూనిటీ బయటకు వెళ్లినట్లు కనిపించలేదు. క్లబ్ హౌస్ లోని సెల్లార్ సంపులో పాప మృతదేహం లభ్యమైంది. కేసును సీరియస్ గా తీసుకున్న మల్కాజిగిరి కమీషనర్ సుమతి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. 130 సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. చిన్నారితో కనిపించిన నిందితుడు ఒంటరిగా బయటకు వెళ్లినట్లు గుర్తించారు. కాల్ రికార్డులు, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడికి మరణశిక్ష విధించాలని చిన్నారి కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరపాలని కోర్టుకు విజ్ఞప్తి చేస్తామని, కఠిన శిక్ష పడేలా చేస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

# మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు





- వృద్ధులకు అన్నదానం, బేడీషీట్లు, నిత్యావసర సరుకులు పంపిణి
- వనస్థలిపురం వృధాశ్రమంలో సేవ కార్యాక్రమం

**ఎల్బీనగర్, పెన్ పవర్ అక్టోబర్ 13:** శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు బెడ్‌షీట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివప్రకాష్ మాట్లాడుతూ.. మధుసూదనాచారి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయన చేపట్టే ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు నవీన్, రాకేష్, వినయ్ కుమార్, రవి యాదవ్, సాయి యాదవ్, కళ్యాణ్, రాజ్, లక్కీ గౌడ్, శరత్, కౌశిక్, వంశీ, మజీద్, నవీన్ కుమార్, పవన్, నరేష్, ఆసిఫ్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర..

## రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోపై హరీశ్‌రావు సీరియస్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవో17 జారీ చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర అని ప్రశ్నించారు. వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాత మరింత ఇబ్బందుల్లో పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు.. రేపు రైతు డిస్కం తో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని అన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు..ఉచిత విద్యుత్ పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని తెలిపారు. పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని అన్నారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఎవీబొూదీ, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కం కి బదిలీ చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుందని నిలదీశారు. 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారని అడిగారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని.. సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో థర్మల్ 25%, సోలార్ 58%, హైడల్ మొత్తంగా 100% రైతు డిస్కమ్ కు కేటాయించారని అన్నారు. పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదని చెప్పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. 2325 వీఔ హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా అని నిలదీశారు. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, 24 గంటల సరఫరాలో ఎలాంటి కోతలు ఉండవని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వగలదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం కుదరదని అన్నారు. కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం. సంస్థల పేర్లు మార్చడం, కొత్త సంస్థలు ఏర్పాటు చేయడం కాదు.. రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు..రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే వారి అభ్యంతరాలను పక్కనపెట్టి ఎందుకు ముందుకెళ్తున్నారు? ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు లేవనెత్తిన సందేహాలకు సమాధానం చెప్పకుండా చాటు మాటుగా జీవో జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులకు భరోసా ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుల్లో అనుమానాలు, ఆందోళనలు ఎందుకు పెంచుతోందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. రైతు డిస్కమ్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్థిక భారం, సిబ్బంది నిర్వహణపై పూర్తి వివరాలు వెల్లడించాలని సూచించారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లకూడదని చెప్పారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. లేదంటే తక్షణం జీవో ఉపసంహరించుకోవాలి అని యావత్ రైతాంగం పక్షాన డిమాండ్ చేశారు.

# వల్లభనేని వంశీ మళ్లీ డ్యూటీ ఎక్కారు! కార్యకర్తలతో మాస్ స్పీచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ నియోజకవర్గ రాజకీయాల్లో మళ్లీ యాక్టివ్ అయ్యారు. స్థానిక ఎన్నికల్లో అధికార కూటమికి భయపడకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపే బాధ్యతను భుజాలకెత్తుకున్నారని అంటున్నారు. స్థానిక ఎన్నికలకు నేడో రేపో నగారా మోగుతుందని అనగా, గన్నవరం నియోజకవర్గంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన వంశీ కీలక వ్యాఖ్యలు చేశారు. తన వెనుక జగన్ ఉన్నారని, తనను ఎవరూ ఏం చేయలేరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు పెట్టకుండా ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమైన నేతల్లో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేరు ముందు వరుసలో ఉంటుందని పరిశీలకులు చెబుతున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఆయన చూసిన దూకుడు కారణంగా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారనే అభిప్రాయం ఉంది. ఇక గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీని అరెస్టు చేసిన పోలీసులు సుమారు 150 రోజుల పాటు నిర్బంధంలోనే ఉంచారు. ఈ క్రమంలో ఆయనపై వరుస కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఇన్నాళ్లు ఈ కేసుల విషయంలో పెద్దగా మాట్లాడని మాజీ ఎమ్మెల్యే వంశీ స్థానిక ఎన్నికల సమయంలో కాస్త గట్టిగానే సౌండ్ చేస్తుండటం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. తాజాగా గన్నవరం కార్యకర్తల సమావేశం నిర్వహించిన వంశీ ఎన్నికలకు కేడర్ ను సన్నద్ధం చేసే క్రమంలో మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి. వైసీపీకి ప్రజల్లో ఆదరణ ఉందని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, మన చిటికెను వేలి వెంట్రుకను కూడా ఎవరూ టచ్ చేయలేరని వ్యాఖ్యానించి అగ్గి రాజేశారు. మహా అయితే ఏం చేయగలరు? నాపై 33 కేసులు పెట్టారు, 150 రోజులు జైల్లో పెట్టారు? నేను అవినీతి చేశానని కేసులు పెట్టారా? టీడీపీలో ఉండగా నాలుగేళ్లు నంబర్ వన్ ఎమ్మెల్యే అంటూ పొగిడేవారు. చంద్రబాబు, లోకేశ్ బాబుతో విభేదించిన తర్వాత అవినీతి ఆరోపణలు, కేసులు పెట్టారు అంటూ వంశీ ఆరోపించారు.

**తిడితే కూర్చోవాలా?**

ఇక తనను లోపల వేశారని సంతోష పడుతున్నారని, నన్ను లోపల వేసిన వాడిని లోపల వేసిన వాడు ఎవడో తెలుసు కదా? నా వెనుక ఆయన ఉన్నారు అంటూ పరోక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై వంశీ దాడి చేయడం ద్వారా తన వైఖరి మునుముందు ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పారని అంటున్నారు. తాను అవినీతి చేశానని కేసులు పెట్టలేదని, ఎవరినో తిట్టానని మాత్రమే కేసులు పెట్టారని అన్నారు. నన్ను తిట్టిన వారిని తాను తిరిగి తిట్టకూడదా? అంటూ ప్రశ్నించిన వంశీ తాను ఎలాంటి తప్పు చేయలేదని చెప్పుకునే ప్రయత్నం చేయడమే చర్చనీయాంశం అవుతోంది.

**మళ్లీ రచ్చకు సిద్ధమా?**

కాగా, మాజీ ఎమ్మెల్యే వంశీమోహన్ తాజా వ్యాఖ్యలు రాజకీయంగా హీట్ పుట్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యల ద్వారా టీడీపీ కేడర్ ను రెచ్చగొట్టాలనే వ్యూహంతోపాటు ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని తన అనుచరులు, వైసీపీ కార్యకర్తలకు ధైర్యం చెప్పాలనే ఆలోచన ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికల సమయంలో తనపై నమోదైన కేసులు, కూటమి నుంచి ఎదరయ్యే ఒత్తిళ్లకు భయపడితే ఇబ్బంది తప్పదనే ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే దూకుడు పెంచినట్లుగా ఉందని అంటున్నారు. మొత్తానికి మళ్లీ దూకుడుగానే ఉండాలనే నిర్ణయంలో భాగంగానే ఆయన దేనికైనా రెడీ అన్న సంకేతాలు పంపుతున్నట్లుగా భావిస్తున్నారు.

# పులివెందులను కాపాడుకునేలా.. జగన్ కీలక నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక ఎన్నికల్లో సొంత నియోజకవర్గం పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకునేలా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహనరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైనాట్ పులివెందుల అంటూ రణనినాదం చేస్తున్న కూటమికి చెక్ చెప్పాలనే నిర్ణయంలో భాగంగా తన సొంత కుటుంబం నుంచే మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిని బరిలోకి దింపుతున్నారని చెబుతున్నారు. జగన్ బాబాయ్, పులివెందుల నియోజకవర్గ వైసీపీ వ్యవహారాలను పర్యవేక్షించే వైఎస్ మనోహర్ రెడ్డి సతీమణి ప్రమీలమ్మను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎంపిక చేశారని అంటున్నారు. ప్రమీలమ్మ గతంలోనూ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేయడం, కూటమి అభ్యర్థిని దీటుగా ఎదుర్కోవాలంటే తమ కుటుంబ సభ్యులే పోటీ చేయాలనే ఉద్దేశంతో జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

మాజీ సీఎం జగన్మోహనరెడ్డి సొంత ఇలాకాలో గెలిచి ఆయనకు షాక్ ఇవ్వాలని కూటమి పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయని అంటున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో తమకు పోటీ కూడా అవకాశం లేకుండా చేసిన చోట మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం దక్కించుకోవాలని చాలా కాలంగా స్కెచ్ వేస్తున్నట్లు చెబుతున్నారు. గత ఏడాది జరిగిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో గెలిచి జగన్ రెడ్డికి షాక్ ఇచ్చిన టీడీపీ, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే ఫీట్ రిపీట్ చేయాలని భావిస్తోందని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ కూటమి జోరుకు బ్రేకులు వేసేలా జగన్ రెడ్డి ముందు నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తాజా ఎంపిక ద్వారా రుజువు అవుతోందని అంటున్నారు.కూటమి నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం, ప్రత్యక్ష ఎన్నికలు కావడం వల్ల సరైన అభ్యర్థిని రంగంలోకి దింపాలనే ఆలోచనతో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ప్రమీలమ్మను జగన్ రెడ్డి పోటీకి దింపాలని జగన్ రెడ్డి భావిస్తున్నారని అంటున్నారు. కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి స్వయాన చిన్నాన్న అయిన వైఎస్ మనోహర్ రెడ్డి సతీమణి ప్రమీలమ్మకు పులివెందుల పట్టణంలో మంచి గుర్తింపు ఉందని అంటున్నారు. స్థానికంగా మనోహర్ రెడ్డి, ప్రమీలమ్మ పార్టీ బాధ్యతలు చూస్తున్నందు వలన గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జగన్ రెడ్డి ఆలోచనగా ఉందని అంటున్నారు.

పులివెందుల మున్సిపాలిటీ మాజీ సీఎం జగన్ రెడ్డి కుటుంబానికి కంచుకోటగా చెబుతున్నారు. పంచాయతీగా ఉన్నప్పటి నుంచి జగన్ రెడ్డి కుటుంబ సభ్యుల పెత్తనమే నడుస్తూ వస్తోందని అంటున్నారు. జగన్ రెడ్డి నాన్నమ్మ జయమ్మ గతంలో పంచాయతీ సర్పంచ్ గా పనిచేశారని, అప్పటి నుంచి 2005లో మున్సిపాలిటీగా ఆవిర్భవించిన తర్వాత కూడా వైఎస్ కుటుంబ సభ్యుల హవానే కొనసాగిందని చెబుతున్నారు. ఇప్పటివరకు ఏకపక్షంగా గెలుచుకున్న పులివెందుల తమ కుటుంబ ప్రతిష్టకు నిదర్శనంగా జగన్ రెడ్డి భావిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇక్కడ నుంచి మరెకవరీ అవకాశం ఇవ్వకూడదని ఆలోచనతో ఆయన తన పిన్ని ప్రమీలమ్మను పోటీకి పెడుతున్నట్లుగా చెబుతున్నారు.

# ఏపీ బాల్‌థాక్రే.. విజయసాయి పెద్ద కలలు!

**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త పార్టీ అంటూ కొంత కాలంగా హడావుడి చేస్తున్న సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ట్వీట్ విస్తృత చర్చకు దారితీస్తోంది. ఈ దసరా పర్వదినాల్లో తన పార్టీ పేరు, జెండా, ఎజెండా ప్రకటిస్తానని విజయసాయిరెడ్డి ఎక్స్ లో ట్వీట్ చేశారు. అదేసమయంలో తనను తాను బాల్‌థాక్రేతో పోల్చుకుని అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారని అంటున్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ మెరికల్లాంటి నాయకులను తయారు చేస్తానని, అధికారం జెన్ జీ యువతకు అప్పగిస్తానని వెల్లడించారు. అయితే తాను బాల్‌థాక్రేలా వెనకుంటానని ఆయన చెప్పుకోవడమే హాట్ టాపిక్ అవుతోంది.

తనది బాల్‌థాక్రే పాత్ర అంటూ విజయసాయిరెడ్డి మరాఠా పెద్దాయనతో పోల్చుకోవడంపైనే నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది. హిందుత్వ అజెండాతో మరాఠా రాజకీయాలను శాసించిన బాల్‌థాక్రే స్థాయి విజయసాయిరెడ్డికి ఉందా? అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. “11 సీబీఐ, 9 ఈడీ కేసులు పెట్టుకుని బాల్‌థాక్రే అంటే ఎలా?” అంటూ ఒక నెటిజన్ సూటిగానే ప్రశ్నించాడు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పార్టీ ప్రకటిస్తానని సోమవారం ట్వీట్ చేసిన విజయసాయిరెడ్డి వెనువెంటనే మనసు మార్చుకుని నవరాత్రుల్లో పార్టీ పేరు ప్రకటిస్తానని చెప్పడంపైనా పెద్ద చర్చ జరుగుతోంది.

వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి చేస్తున్న విమర్శలు, ప్రకటనలపై పెద్ద చర్చే నడుస్తోంది. ప్రధానంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నట్లుగా విజయసాయిరెడ్డి ప్రకటనలు, ఆరోపణలు ఉంటున్నాయని అంటున్నారు. అదే సమయంలో బీజేపీ పెద్దలను మంచి చేసుకోవడానికి, వారి దృష్టిలో పడేందుకు మాజీ ఎంపీ తెగ ప్రయత్నిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఏకంగా మరాఠా



కురువృద్ధుడు బాల్ థాక్రేతో తనను పోల్చుకునే సాహసం చేయడంపై అంతా అవాక్కు అవుతున్నారు.

కొత్త పార్టీ పెడతానని చెబుతున్న విజయసాయిరెడ్డి హిందుత్వ అజెండాతో ముందుకు వెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లుగా సందేహిస్తున్నారు. ఈ కారణంగానే మాజీ సీఎం జగన్ రెడ్డి మత ఆచారాలపైన, ఆయన హిందూ దేవుళ్లను ప్రార్థించే విధానంపైనా ఇటీవల విజయసాయిరెడ్డి విమర్శలు చేసినట్లుగా వ్యాఖ్యానిస్తున్నారు. దీనిద్వారా జగన్ రెడ్డిపై ఒక పెద్ద సమాజంలో అపోహలు సృష్టించాలనే వ్యూహంతోపాటు తనకు ఆధ్యాత్మిక చింతన ఎక్కువ అనే విషయంపై ప్రచారం చేసుకునే ఆలోచన ఉండొచ్చునని అంటున్నారు. ఇదే సమయంలో హిందూ నేతగా దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్న బాలథాక్రేను తెరపైకి తెచ్చారని అంటున్నారు.అయితే బాల్ థాక్రే మాదిరిగా విజయసాయిరెడ్డి తెర వెనుక ఉంటూ రాజకీయం చేయడానికి ఆయన స్థాయితో ఈయన పోల్చుకోవడానికి చాలా తేడా ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. విజయసాయిరెడ్డి పార్టీ పెడతానంటూ హడావుడి చేస్తున్న దగ్గర నుంచి ఒంటరిగానే కనిపిస్తున్నారని, ఆయనతో ఎవరూ కలిసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా కనిపించడం లేదని అంటున్నారు. మరోవైపు విజయసాయిరెడ్డి మాటలను నమ్మి ఆయనతో కలిసి రాజకీయం చేయడానికి జెన్ జీ యువత ముందుకు వచ్చే పరిస్థితులు ఉన్నాయా? అనే సందేహాలు కూడా వ్యక్తం చేస్తున్నారని చెబుతున్నారు. మొత్తానికి విజయసాయిరెడ్డి ట్వీట్ పై రకరకాల కామెంట్లతో నెటిజన్లు విరుచుకుపడుతున్నారు.

# వైసీపీ అభ్యర్థులకు కేంద్ర బలగాలతో సెక్యూరిటీ ఇవ్వాలి : హైకోర్టులో రెండు పిటిషన్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో స్థానిక ఎన్నికల విషయంలో విపక్షం వైసీపీ అత్యంత జాగ్రత్తలు తీసుకుంటోంది. ఎన్నికలు సజావుగా సక్రమంగా జరిపించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసింది. ఏ క్షణంలో అయినా ఎన్నికల నగారా మ్రోగుతుందనే ప్రచారం నడుమ విపక్ష పార్టీ హైకోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. ఈ పిటిషన్ల ద్వారా ఎన్నికల ప్రక్రియ ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయా? అనేది హైకోర్టు నిర్ణయంపై ఆధారపడి ఉందని అంటున్నారు. రాష్ట్రంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని కోరడమే కాకుండా, ప్రభుత్వ చేతుల నుంచి ఎన్నికల ప్రక్రియను దూరం చేయాలనే లక్ష్యంతో హైకోర్టును ఆశ్రయించినట్లుగా ఉందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

రాష్ట్ర పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ అధికార ప్రతినిధి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక ఎన్నికలలో అభ్యర్థులకు భద్రత కల్పించడంతోపాటు పోలింగ్ బూతుల రక్షణకు కేంద్ర బలగాలను నియమించాలని కోరుతూ ఈ పిటిషన్ వేశారు. అదేవిధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో రాష్ట్ర పోలీసుల జోక్యం లేకుండా ఎన్నికలు జరిగేలా చూడాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు 24 గంటల పాటు వెబ్ కాస్టింగ్, సీసీ టీవీ నిఘా ఏర్పాటు, మైక్రో అబ్జర్వర్లను నియమించాలని తన పిటిషన్ లో కోరింది.నిజానికి స్థానిక ఎన్నికలలో కేంద్ర భద్రతా బలగాలను మోహరించాలని వైసీపీ ఎప్పటి నుంచో కోరుతోంది. గత ఏడాది జరిగిన పులివెందుల ఉప ఎన్నికల్లో వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులను రాష్ట్ర పోలీసుల సహకారంతో అడ్డుకున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. అప్పట్లోనే స్థానిక ఎన్నికలు జరిగితే కేంద్ర భద్రతా బలగాల ద్వారానే జరగాలని తాము కోరుకుంటున్నట్లు ప్రకటించింది. లేనిపక్షంలో ఎన్నికలను బహిష్కరిస్తామని కూడా హెచ్చరించింది. అయితే ప్రస్తుతం ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు జరగడంతో ముందస్తుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లుగా చెబుతున్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ ఎన్నికల విషయంలో అడుగులు వేస్తోందని అంటున్నారు. రాష్ట్రంలో కూటమి శ్రేణులు బలంగా ఉండటం, అధికార బలంతో వైసీపీ కార్యకర్తలను నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకునే పరిస్థితి ఉన్నట్లుగా వైసీపీ నేతలు సందేహిస్తున్నారు. దీంతో పల్నాడు వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో నామినేషన్లు వేసేవారికి సైతం భద్రత కల్పించాలని కోరుతూ గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మరో పిటిషన్ వేశారని చెబుతున్నారు. కోర్టు ద్వారా తగిన రక్షణ పొంది తమ సత్తా చాటాలని వైసీపీ నేతలు భావిస్తున్నారని అంటున్నారు.అయితే వైసీపీ కోరుతున్నట్లుగా స్థానిక సంస్థల ఎన్నికలకు కేంద్ర భద్రతా బలగాలను నియమించే అవకాశం ఎంతవరకు ఉంటుందనేది ప్రశ్నార్థకంగా మారిందని అంటున్నారు. ఇప్పటివరకు స్థానిక ఎన్నికల విషయమై రాష్ట్రంలో ఎలాంటి అలజడులు నమోదు కాలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు ఊహాగానాలు, భయాందోళనలకు కోర్టులు మద్దతు ఇస్తాయా? అనేది చూడాల్సివుందని అంటున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలోను దేశంలో ఇతర చోట్ల స్థానిక ఎన్నికలకు కేంద్ర బలగాలను వాడిని ఉదంతాలు లేవని అంటున్నారు. ఇక వైసీపీ అభ్యంతరాలపై హైకోర్టు నిర్ణయం ఎలా ఉంటుందో చూడాల్సివుందని వ్యాఖ్యానిస్తున్నారు.

## కాకినాడ కార్పొరేషన్‌పై జనసేన కన్ను..

# వైసీపీకి కోలుకోలేని దెబ్బ..!

**కాకినాడ, అక్టోబరు 13 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరిన వేళ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో కీలకమైన మేయర్ స్థానాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలనే వ్యూహంతో జనసేన పార్టీ అడుగులు వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు జనసేన పార్టీలో చేరారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.కూటమి సీట్ల సర్దుబాటులో జనసేన పార్టీ దక్కించుకోబోయే మున్సిపల్ కార్పొరేషన్లు, ముఖ్యంగా కాకినాడ వంటి కీలక మేయర్ స్థానాల్లో క్షేత్రస్థాయి బలాన్ని పెంచుకోవడంపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వైపక్ష వైఎస్సార్సీపీని రాజకీయంగా దెబ్బకొట్టడమే కాకుండా, ఆ పార్టీలోని బలమైన సామాజిక వర్గాల నేతలను, ఆర్థికంగా అండదండలు ఉన్న నాయకులను తమవైపు తిప్పుకోవడంలో జనసేన సఫలీకృతమవుతోంది. క్షేత్రస్థాయిలో పట్టున్న వైసీపీ నేతలను వరుసగా పార్టీలోకి చేర్చుకోవడం ద్వారా ప్రతిపక్షాన్ని కోలుకోలేని దెబ్బ తీసేలా జనసేన వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది.పెద్దాపురం, కాకినాడ పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్సీపీకి పట్టున్న డివిజన్లు మరియు గ్రామాల్లోని ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇప్పుడు జనసేన వైపు మొగ్గు చూపుతోంది. జనసేన పోటీ చేయాలనుకుంటున్న కార్పొరేషన్ పరిధిలోని వార్డుల్లో గెలుపు గుర్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవడానికి ఈ వలసలు బాగా ఉపయోగపడనున్నాయి. క్షేత్రస్థాయిలో తమ పార్టీ బలాన్ని భారీగా పెంచుకోవడం ద్వారా, కూటమి సీట్ల సర్దుబాటు చర్చల్లో ఎక్కువ వార్డులు మరియు మేయర్ స్థానాలను దక్కించుకోవచ్చనేది జనసేన అంతర్గత వ్యూహంగా కనిపిస్తోంది.అటు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రీజనల్ కోఆర్డినేటర్లతో భేటీ అయి మేయర్ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో పడగా.. ఇటు పవన్ కళ్యాణ్ ఆ పార్టీలోని కీలక నేతలను జనసేనలోకి లాగుతూ క్షేత్రస్థాయిలో వైఎస్సార్సీపీకి గట్టి సవాల్ విసురుతున్నారు. రాబోయే రోజుల్లో గోదావరి జిల్లాల నుంచి మరికొంత మంది ప్రతిపక్ష నేతలు జనసేన బాట పట్టే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

**పవన్ కల్యాణ్ రాజకీయ శంఖారావం**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ శంఖారావం పూరించారు. పోలవరం జిల్లాలో నిర్వహించిన అడవితల్లి బాట కార్యక్రమమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల పోరుకు శ్రేణులను సమాయత్తం చేస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి విజయానికి ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. జనసేనకు అనుకూలంగా

నినాదాలు చేస్తున్న వారిని వారించి కూటమి గురించి ప్రత్యేకంగాప్రస్తావించారు.సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు, ప్రజా సంక్షేమం కోసం జనసైనికులు ఎంతో త్యాగం చేశారని కొనియాడారు. ఎలాంటి పదవులూ ఆశించకుండా కేవలం కూటమి విజయమే ధ్యేయంగా పనిచేసిన తీరు అభినందనీయమని ప్రశంసించారు. రాబోయే స్థానిక పోరులో కూడా అదే ఐక్యతను చాటాలని, కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు కూటమి

భాగస్వామ్య పక్షాలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికలు ముగిసిన తర్వాత ఇకపై కేవలం అభివృద్ధిపైనే పూర్తి దృష్టి సారించామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సినిమాల్లో రెండు గంటల్లో మార్పు వచ్చినట్లు నిజ జీవితంలో జరగదు. ప్రజాక్షేత్రంలో నిరంతరం కష్టపడి పనిచేయడమే ముఖ్యం అని జనసైనికులకు స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల పురోగతి కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని, ఏడు జిల్లాల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారులు, మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడి అపార అనుభవంతో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని, స్థానిక పోరులో కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.ఇదే సమయంలో పార్టీ అంతర్గత క్రమశిక్షణ, ప్రజాప్రతినిధుల ప్రవర్తనపై కూడా పవన్ పరోక్షంగా కఠిన సంకేతాలు ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు ప్రజలకు పారదర్శకంగా, అవినీతిరహితంగా సేవలందించాలని తేల్చిచెప్పారు. స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామని వెల్లడించా

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# బంగ్లాదేశ్ బిచ్చగాడు.. 21 మంది భార్యల అసలు స్టోరీ ఇదే!



ఎందుకు.. ఏమిటి.. ఎలా..? అన్న మూడు ప్రశ్నల్ని వేసుకోవటం ద్వారా.. విషయం ఏదైనా మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశాన్ని ఇస్తోంది. తాజాగా ప్రముఖ మీడియా సంస్థల నుంచి సోషల్ మీడియా వరకు.. ఒక వార్త విపరీతంగా హైలెట్ అవుతోంది. బంగ్లాదేశ్ కు చెందిన బిచ్చగాడికి 21 మంది భార్యలు ఉన్నట్లు.. అతగాడు తన 21 మంది భార్యల పేర్లలో ఎనిమిది మంది పేర్లు మాత్రమే చెప్పటం.. మిగిలిన వారి పేర్లు గుర్తు లేదని చెప్పినట్లుగా కథనం పబ్లిష్ అయ్యింది. అంతేకాదు.. తన దగ్గర ప్రత్యేకత ఏమిటో తనకు తెలీదని.. తన వద్దకు వచ్చి పెళ్లి చేసుకుంటామని కోరుకున్నందున.. వారిని నొప్పించటం ఇష్టం లేక తాను వాళ్లను పెళ్లి చేసుకున్నట్లుగా సదరు కథనాలు చెబుతున్నాయి.

మరి నిజం ఏంటి? అసలు విషయం మరేంటి? ప్రపంచంలో ఏ దేశమైనా స్త్రీ.. పురుషుల మధ్య సంబంధాలు.. అంతా తనకే సొంతమనుకునే జీవితభాగస్వామి విషయంలో సహజ సిద్ధంగా ఉండే అసూయ.. అభద్రతాభావం ఏ మహిళలో అయినా ఉంటుంది. ఇందుకు మినహాయింపు చాలా అరుదు. అందునా ఒకప్పుడు భారతదేశంలో భాగం.. ఆ తర్వాత పాకిస్తాన్ లో భాగమై.. తదనంతర దశల్లో ఒక దేశంగా మారిన బంగ్లాదేశ్ లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉండే అవకాశం అస్సలు ఉండదు.

అందునా.. ఒక పూరి గుడిసెలో నివసించే 35 ఏళ్ల మోరు మియా తన 21 మంది భార్యల కథ వినేందుకు విడ్డూరంగా ఉండటం.. దానికి ప్రముఖ మీడియా సంస్థలు సైతం కథనాలు పబ్లిష్ చేయటం చూసినప్పుడు.. ఎక్కడో.. ఏదో తేడా కొట్టినట్లుగా అనిపించటం ఖాయం. అందుకే వార్తల్లో వ్యక్తిగా మారిన ఒక బిచ్చగాడి విషయాన్ని మరింత లోతుల్లోకి వెళ్లే ప్రయత్నం చేసినప్పుడు షాకింగ్ అంశాలు ఎదురయ్యాయి. బంగ్లాదేశ్ మీడియాలోనే కాదు.. అంతర్జాతీయంగా పలు దేశాలు ఇతగాడి కథనాన్ని ఆఫ్ బీట్ స్టోరీగా పబ్లిష్ చేసిన తీరు చూస్తే.. "ఎద్దు ఈనిందని ఒకడంటే, దూడను గాట కట్టెయ్యమని మరోడన్నాడంట" అన్న సామెత చందంగా దీన్ని చెప్పొచ్చు. ఈ వార్తా కథనం.. దాని వెనుకున్న వాస్తవాల్ని తెలుసుకోవటం ద్వారా.. వార్తల్ని వండి వార్చే విధానం ఇటీవల కాలంలో ఎంత పెరిగిందన్న విషయం అర్థం కావటమే కాదు.. వార్తల్ని చూసే కోణాల్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే ఈ వార్త గురించి మరింత లోతుల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. మీడియాను డామినేట్ చేసేసిన సోషల్ మీడియా యుగంలో.. మనిషిని తప్పుదారి పట్టించేలా సమాచారం ఈ రోజు సరదా అంశానికి పరిమితమై ఉండొచ్చు. కానీ.. రేపొద్దున ఇది మనిషి జీవితాన్ని ప్రభావితం చేసేలా మారితే.. ఎంత ముప్పు? అన్నది అసలు ప్రశ్న. ఇక వార్త లోతుల్లోకి వెళితే.. తొలుత ఈ వార్తను టెలికాస్ట్ చేసింది మాత్రం బంగ్లాదేశ్ కు చెందిన 'కాల్ బేలా' అనే మీడియా సంస్థ ఈ వార్తను తొలిసారి ప్రసారం చేసింది. కాల్ బేలా అల్లాటప్పా మీడియా సంస్థ కాదు. బంగ్లాదేశ్ లో పేరున్న దినపత్రికతో పాటు.. దీని వెబ్ సైట్ కు విపరీతమైన ఆదరణ ఉంది. మరో షాకింగ్ అంశం ఏమంటే.. బంగ్లాదేశ్ కు చెందిన ప్రముఖ ఫ్యాక్ట్ చెక్ సంస్థ 'రుమర్ స్కానర్' విడుదల చేసిన రిపోర్టులో బంగ్లాదేశ్ మీడియాలో తప్పుదారి పట్టించే కథనాలు ఎక్కువగా పబ్లిష్ చేసే సంస్థల జాబితాలో 'కాల్ బేలా' కూడా ఉన్నట్లు పేర్కొనటం గమనార్హం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే.. తాము పబ్లిష్ చేసే వార్తలు ఎక్కువగా ప్రజలకు చేరువ అయ్యే వీలున్న మీడియాసంస్థలు సైతం వెనుకా ముందు చూసుకోకుండా కథనాల్ని పబ్లిష్ చేయటం. 21 మంది భార్యలున్న బిచ్చగాడి వార్త విషయానికి వస్తే.. అతను చెప్పినట్లుగా పేర్కొన్నప్పటికి.. దారిన పోయే దానయ్య నాలుగు మాటలు చెబితే.. ఆ మాటలు రోటీన్ కు భిన్నంగా.. అందరిని ఆశ్చర్యపరిచేలా ఉంటే.. సరైన క్రాస్ చెక్ చేయకుండా వార్తల్ని పబ్లిష్ చేస్తారా? అన్నది ప్రశ్న. అదిగో తోక అంటే ఇదిగో పులి అన్న చందంగా బంగ్లాదేశ్ పేరున్న మీడియా సంస్థలో పబ్లిష్ అయిన వైరల్ వార్తను మన దేశానికి చెందిన కొన్ని ప్రముఖ మీడియాసంస్థలు కాసింత మసాలా జోడించి.. ఏఐ ఫోటోలతో వార్తను పబ్లిష్ చేసి మరింత వైరల్ కంటెంట్ గా మార్చేయటం కనిపిస్తుంది. నిజానికి ఈ 21 మంది భార్యలున్న బిచ్చగాడి వార్తను ప్రచురించిన బంగ్లాదేశ్ మీడియా సంస్థ అంతో ఇంతో బెటర్. అతను చెప్పాడు.. అతను చెప్పిన ప్రకారమని పేర్కొంటే.. మన మీడియాసంస్థలు కనీసం క్రాస్ చెక్ చేసుకోకుండా అదే విషయాన్ని వార్తల రూపంలో చెప్పేసి.. మరిన్ని క్లిక్కుల్ని సొంతం చేసుకోవటానికి ప్రయత్నం చేయటం కనిపిస్తుంది.

ఇంతకూ ఈ కథనంలోని అసలు వాస్తవాల్లోకి వెళితే.. ఈ వార్త బయటకు వచ్చిన తర్వాత బంగ్లాదేశ్ కు చెందిన కొన్ని ప్రాంతీయ మీడియా చానళ్లు మోరు మియాను కలిసి.. అతడి ఇంటిని చూడగా.. అతనితో ముగ్గురు మహిళలు ఉన్నట్లుగా గుర్తించారు. ఆ ముగ్గురు భార్యలతో మాట్లాడారు. అయితే.. వారు చెప్పిన విషయాల్లో నిజాల్ని తూకం వేయకుండా.. మసాలా ఆఫ్ బీట్ స్టోరీ దొరికిందన్న ఆత్రంతో వార్త వేసేస్తే.. అదిప్పుడు పలు దేశాల్లోనూ వైరల్ వార్తగా మారింది. బంగ్లాదేశ్ చట్టాల ప్రకారం 21 మందిని పెళ్లి చేసుకోవటానికి వీలుందా? అన్నది చూస్తే.. బంగ్లాదేశ్ ముస్లిం ఫ్యామిలీ లాస్ ఆర్డినెన్స్ ప్రకారం గరిష్ఠ పరిమితి నలుగురిని మాత్రమే పెళ్లి చేసుకునే వీలుంది. ఒక పురుషుడు ఒకే సమయంలో గరిష్ఠంగా నలుగురు భార్యల్ని కలిగి ఉండొచ్చు. ఒక వ్యక్తి రెండు లేదంటే అంతకు మించి పెళ్లిళ్లు చేసుకోవాలంటే బంగ్లాదేశ్ ప్రభుత్వ అధికారిక ఆర్బిట్రేషన్ కౌన్సిల్ నుంచి రాతపూర్వక అనుమతి పొందాలి. తన పెళ్లిళ్లకు సంబంధించిన సరైన కారణాలు చూపించాలసి ఉంటుంది. కౌన్సిల్ అనుమతి లేకుండా పెళ్లిళ్లు చేసుకుంటే చట్ట ప్రకారం చెల్లకపోవటమే కాదు.. సదరు వ్యక్తికి ఏడాది జైలు.. లేదంటే జరిమానా మాత్రమే రెండు కలిపి శిక్ష విధించే వీలుంది. ఈ బిచ్చగాడు ముస్లిం కావటంతో అతడికి ఈ చట్టం పరిధిలోకి వస్తాడు. మోరు మియా 21 మందిని పెళ్లి చేసుకున్నది నిజం కాదని పలువురు తేల్చారు. అతను ఉన్న గ్రామానికి వెళ్లి విచారిస్తే అతను కేవలం ముగ్గురు భార్యల్ని మాత్రమేనని తేలింది. మీడియాను ఆకర్షించేందుకు అతను 21 మంది భార్యల స్టోరీని క్రియేట్ చేసినట్లుగా అనుమానాలు ఉన్నాయి. మీడియా ఇంటర్వ్యూలలోనూ కేవలం 8 మంది పేర్లు మాత్రమే చెప్పటాన్ని మర్చిపోకూడదు. గతంలో అతను కొందరిని పెళ్లి చేసుకొని.. విడిపోయి ఉండేందుకుఅవకాశం ఉంది. అంతే తప్పించి.. మీడియా కథనాల్లో మాదిరి అతను 21 మంది భార్యలతో కలిసి ఉన్నాడన్న దానిలో ఇసుమంతైనా నిజం లేదని స్పష్టమవుతోంది. కొన్ని మీడియా సంస్థలు మాత్రం తమ కథనాల్లో ఈ బిచ్చగాడి వాదన ప్రకారం అని పేర్కొంటూ.. తాము సర్టిఫై చేయటంలేదు కానీ.. అతను అలా చెప్పాడు కాబట్టి అతని మాటల్ని తాము చెప్పినట్లుగా చెప్పటం ద్వారా బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ.. విలువ పరంగా చూస్తే.. వైరల్ వార్తలను పాఠకులకు అందించే కన్నా.. క్రియేట్ చేసే ధోరణి మాత్రం ప్రమాదకరంగా చెప్పక తప్పదు.

# ఐదేళ్ల చిన్నారి హత్యతో కోట్లు పోసి ఉంటున్న గేటెడ్ కమ్యూనిటీలోనూ రక్షణ లేదా?

కోట్లు పోసి ఇల్లు కొన్నాం.. చుట్టూ కాపలాగా ఎత్తైన గోడలు, భద్రతా సిబ్బంది, సీసీ కెమెరాలు ఉన్నాయి.. ఇక మన పిల్లలకు ఏ లోటూ లేదు, ఇక్కడైతే క్షేమంగా ఉంటారని ఆ తల్లిదండ్రులు నమ్మారు. కానీ బయటి ప్రపంచంలోని రాబందుల కంటే భద్రత అనుకున్న ఆ కాంపౌండ్ గోడల మధ్యే అంతటి ఘాతుకం దాగి ఉందంటే ఆ కడుపుకోతను ఏ మాటలతో వర్ణించగలం? కౌకూర్‌లోని విల్లా ఆర్కిడ్స్‌లో ఐదేళ్ల పసిపాప ఆరేలియా (మోను) నవ్వులు ఒక్కసారిగా మూగబోయిన తీరు ప్రతీ ఒక్కరి గుండెను పిండేస్తోంది.

సైకిల్ తొక్కుకుంటూ అమాయకంగా నవ్విన ఆ చిన్నారిని.. చాక్లెట్ ఆశచూపి కాలకూట విషమై ముంచేసిన ఆ కిరాతకుడి చేతుల్లో చిన్నారి ఎంతగా విలవిలలాడిందో తలచుకుంటేనే నరాలు తెగిపోతున్నాయి. నాన్న ప్రేమ, అమ్మ పెంపకం నడుమ హాయిగా ఎదగాల్సిన ఆ చిట్టి ప్రాణం.. ఆశాపేరాశలతో నిండిన ఒక రాక్షసుడి దెబ్బకు నీటి సంపులోనే అనంత వాయువుల్లో కలసిపోయింది. సెక్యూరిటీ ఉంది కదా అని ధైర్యంగా ఉన్న కుటుంబాలకు ఈ ఘటన ఒక తీరని హెచ్చరికగా మిగిలింది. అందమైన విల్లాలు, విలాసవంతమైన కమ్యూనిటీలు ఉన్నంత మాత్రాన మానవత్వమే మృగమై మారిన వేళ భద్రత ఎక్కడుంది? నవ్వుతూ తిరిగిన మోను ఇక లేదనే నిజం ఆ తల్లిదండ్రులను, కన్నవారందరినీ అశ్రు నయనాలతో ముంచెత్తుతోంది. ఆ పసిపాప ఆత్మకు శాంతి చేకూరాలన్నా ఆ తల్లిదండ్రుల కంటిపాపకు న్యాయం జరగాలన్నా ఆ కిరాతకుడికి చట్టం విధించే శిక్ష కఠినాతికఠినంగా ఉండాల్సిందే..

హైదరాబాద్ శివారులోని కౌకూర్‌లో చోటుచేసుకున్న ఐదేళ్ల చిన్నారి హత్య ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. లక్షల రూపాయలు వెచ్చించి విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీల్లో నివసిస్తున్నా చిన్నారులకు భద్రత లేకపోతే ఎలా? అనే ప్రశ్నలు ఈ ఘటనతో తెరపైకి వచ్చాయి. డబ్బుల కోసం చిన్నారిని కిడ్నాప్ చేసిన నిందితుడు, విషయం బయటపడుతుందనే భయంతో బాలికను హత్య చేయడం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకోవడం గమనార్హం.



### చాక్లెట్ ఆశ చూపించి.. కిడ్నాప్‌కు ప్లాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 2019లో వలస వచ్చిన సైంటిస్ట్ మిల్టన్ ఫెర్నాండెజ్ మోసెస్, డేజీ ఇవాంజెలియా కుటుంబం కౌకూర్‌లోని విల్లా ఆర్కిడ్స్ గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తోంది. ఈ దంపతులకు ఐదేళ్ల కుమార్తె ఆరేలియా మోజెస్ అలియాస్ మోనుతో పాటు జేడెన్ అనే కుమారుడు ఉన్నారు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన విక్రమ్ కుమార్ గతంలో అదే గేటెడ్ కమ్యూనిటీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేశాడు. అయితే, అతడి ప్రవర్తన సరిగా లేకపోవడంతో ఈ నెల 6న విధుల నుంచి తొలగించారు. ఈ నేపథ్యంలో డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో తరచూ క్లబ్‌హౌస్‌కు వచ్చే చిన్నారి ఆరేలియాను కిడ్నాప్ చేయాలని పథకం రచించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అక్టోబర్ 10న సైకిల్ తొక్కుకుంటూ క్లబ్‌హౌస్‌కు వెళ్లిన చిన్నారికి చాక్లెట్ ఆశ చూపించి నిందితుడు సెల్లార్‌లోని అండర్‌గ్రౌండ్ ప్రాంతానికి తీసుకెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత బాలిక తన మాట వినడం లేదనే కారణంతో నైలాన్ తాడుతో గొంతు బిగించి హత్య చేసినట్లు సమాచారం. అనంతరం రాళ్లు కట్టి చిన్నారి మృతదేహాన్ని అక్కడి నీటి సంపులో పడేశాడు. ఆ తర్వాత బాలిక కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి, చిన్నారిని విడిచిపెట్టాలంటే రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

### 130 సీసీటీవీ ఫుటేజీల పరిశీలన

చిన్నారి కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు గేటెడ్ కమ్యూనిటీలోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. బాలిక కమ్యూనిటీ బయటకు వెళ్లినట్లు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో లోపలే ఏదో జరిగి ఉండవచ్చని అనుమానించారు. ఈ క్రమంలో క్లబ్‌హౌస్‌లోని సెల్లార్ సంపులో చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. కేసును తీవ్రంగా పరిగణించిన మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సుమారు 130 సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, చిన్నారితో కలిసి కనిపించిన వ్యక్తి ఆ తర్వాత ఒంటరిగా బయటకు వెళ్లినట్లు గుర్తించారు. కాల్ రికార్డులు, సెల్‌ఫోన్ సిగ్నల్స్ వంటి సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు.

### గేటెడ్ కమ్యూనిటీల భద్రతపై ప్రశ్నలు

ఈ ఘటనతో గేటెడ్ కమ్యూనిటీల్లో భద్రతా ఏర్పాట్లు ఎంతవరకు పటిష్ఠంగా ఉన్నాయనే చర్చ మొదలైంది. సెక్యూరిటీ గార్డుల నియామకం, వారి ప్రవర్తనపై పర్యవేక్షణ, క్లబ్‌హౌస్‌లు, సెల్లార్లలో నిఘా, చిన్నారుల భద్రత వంటి అంశాలపై మరింత శ్రద్ధ అవసరమని ఈ ఘటన హెచ్చరిస్తోంది. తమ కుమార్తెను దారుణంగా హత్య చేసిన నిందితుడికి మరణశిక్ష విధించాలని చిన్నారి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

విలాసవంతమైన ఇళ్లు, ఆధునిక సదుపాయాలు, సీసీ కెమెరాలు ఉన్నంత మాత్రాన భద్రతకు పూర్తి హామీ లభించదని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ముఖ్యంగా చిన్నారుల విషయంలో అప్రమత్తత, సమర్థవంతమైన భద్రతా పర్యవేక్షణ ఎంత అవసరమో కౌకూర్ ఘటన స్పష్టం చేస్తోంది.

# స్టార్ హీరో గ్యారేజీలోకి మరో రాయల్ రైడ్!





బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ విభిన్న నటనతోనే కాదు. విలాసవంతమైన జీవనశైలితోనూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఈ స్టార్ హీరో గ్యారేజ్ లో మరో లగ్జరీ కారు చేరింది. 2 కోట్ల కంటే ఎక్కువ విలువైన సరికొత్త బీఎండబ్ల్యూ ఐ7 లగ్జరీ ఎలక్ట్రిక్ సెడాన్‌ను రణవీర్ సింగ్ కొనుగోలు చేశారు. ముంబై వీధుల్లో ఈ అత్యాధునిక కారును స్వయంగా డ్రైవ్ చేస్తూ రణ్‌వీర్ సింగ్ కెమెరాకు చిక్కారు. ఆ వీడియోలు , ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బ్లాక్ డ్రెస్ ధరించి ఎంతో ఉత్సాహంగా షోరూమ్ నుంచి కారును బయటకు తీస్తున్న రణవీర్ హావభావాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

కార్లపై ఉన్న మక్కువతో రణవీర్ ఎప్పటికప్పుడు సరికొత్త మోడళ్లను తన గ్యారేజీలో చేరుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రణవీర్ గ్యారేజ్ లో అత్యంత ఖరీదైన జీఎంసీ హమ్మర్ ఈవీ ఉంది. తాజాగా బీఎండబ్ల్యూ ఐ7 సేకరణలో రెండో ఎలక్ట్రిక్ వాహనంగా నిలిచింది. పర్యావరణ హితమైన లగ్జరీ కార్ల వైపు రణవీర్ చూపిస్తున్న ఆసక్తిది నిదర్శనం. అత్యాధునిక ఫీచర్లు, అద్భుతమైన డ్రైవింగ్ రేంజ్ , రాయల్ కంఫర్ట్ ఉన్న ఎలక్ట్రిక్ సెడాన్ ధర వేరియంట్‌ను బట్టి 2 కోట్ల నుండి ప్రారంభమవుతుంది. పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే రణ్‌వీర్ సింగ్– దీపికా పదుకొణె దంపతులు ఇటీవల రెండోసారి తల్లి దండ్రు లయ్యారు. కొత్త అతిథి రాకతో కుటుంబంలో ఎంతో సంతోషకరమైన వాతావరణం నెలకొంది. ఈ ఆనందకరమైన క్షణాల మధ్యలోనే రణ్‌వీర్ డ్రీమ్ కారును కొనుగోలు చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేసుకున్నారు. కుటుంబ సభ్యుల రాక, సరికొత్త లగ్జరీ కార్ల కొనుగోలుతో రణవీర్ వ్యక్తిగత జీవితం అత్యంత సంతోషకరంగా సాగుతోంది.

ప్రొఫెషనల్ ఫ్రంట్‌లోనూ రణ్‌వీర్ సింగ్ వరుస ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. దర్శకుడు జై మెహతా తెరకె క్కిస్తున్న యాక్షన్ అండ్ సర్వైవల్ థ్రిల్లర్ -ప్రలయ్- చిత్రంలో నటిస్తున్నారు. ముంబై నేపథ్యంలో సాగే ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించి షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఒకవైపు వరుస సినిమాలతో కెరీర్‌ను దూసుకుపోతూనే.. మరోవైపు ఇష్టమైన లగ్జరీ కార్లను కొనుగోలు చేస్తూ రణ్‌వీర్ లైఫ్‌ను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు.

కోట్ల విలువైన లగ్జరీ ఎలక్ట్రిక్ కారు ఎంట్రీతో రణ్‌వీర్ సింగ్ ఆటోమొబైల్ ప్రియుల్లో హాట్ టాపిక్‌గా మారారు. కార్ల సేకరణలో ఎప్పుడూ ముందుండే నయా హీరో? ఎలక్ట్రిక్ వాహనాల వైపు అడుగులు వేయడం ద్వారా తన ట్రెండ్ సెట్టింగ్ స్టైల్‌ను మరోసారి నిరూపించుకున్నారు.

# 'కాలం' ఎవరినైనా తీర్చేస్తుంది.. ఎలాంటి సౌదీ.. ఇప్పుడెలా మారింది

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. అందుకే అంటారు కాలపరీక్షలో నెగ్గినోడికి తిరుగు ఉండదని. ఒకప్పుడు అరబ్ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశంగా.. అపారమైన సైనిక సంపద.. ఆయుధాలతో పెద్దన్న పాత్రను పోషించిన దేశం ఇప్పుడు హౌతీల దెబ్బకు దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అయ్యే పరిస్థితి. హౌతీల వరుస క్షిపణి దాడులతో రాజధాని రియాద్ తో సహా కీలక ప్రాంతాల్లో భద్రతా పరిస్థితులు ఆందోళనకరంగా మారటమే కాదు.. సౌదీకి అసలుసిసలు అధికార కేంద్రంగా భావించే సౌదీ యువరాజు భద్రత సైతం ప్రశ్నార్థకంగా మారటం.. హుటాహుటిన బంకర్లలో తలదాచుకునే వరకు విషయం వెళ్లటం చూస్తే.. కాలం మాత్రమే ఎవరినైనా తీర్చేస్తుందన్న మాట మదిలో మెదలటం ఖాయం. అపార భద్రతకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందని చెప్పే సౌదీ రాజభవనం అడ్రస్ తాజాగా మారటమే దీనికి నిదర్శనం. సౌదీ యువరాజు బిన్ సల్మాన్ బంకర్లు ఉన్న భవనాల్లోకి మారినట్లుగా కథనాలు వెలువడుతున్నాయి. సౌదీ యువరాజు 41 ఏళ్ల మొహమ్మద్ బిన్ సల్మాన్ చివరిసారిగా గత మంగళవారం నిర్వహించిన జాతీయ రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆయన అండర్ గ్రౌండ్ లోకి వెళ్లిపోయారు. గడిచిన వారంలో సౌదీ మీద హౌతీల దాడులు అంతకంతకూ పెరుగుతున్నయి. తాజాగా వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం సౌదీ యువరాజును అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న బంకర్లతో కూడిన రాజభవనాలకు తరలిస్తున్నట్లుగా పేర్కొంది. ఈ భవనాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగాబంకర్లు ఏర్పాటు చేశారు. అంతేకాదు యువరాజు భద్రత కోసం ఆయనకు అత్యంత విశ్వాసం ఉన్న ప్రత్యేక టీంను నియమించినట్లుగా చెబుతున్నారు. ఇప్పుడు సౌదీ యువరాజు ఎక్కడ ఉన్నారు? అన్నది బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవటం కనిపిస్తుంది. ఇప్పటివరకు అరబ్ ప్రపంచంలో ఏ కీలక నిర్ణయమైనా సౌదీ అరేబియా కనుసన్నల్లోనే జరిగేది. పొరుగు దేశాల రక్షణకు తానే పెద్దన్నగా వ్యవహరించిన సౌదీ.. ఇప్పుడు తన రక్షణ కోసం పాకిస్తాన్.. టర్కీ లాంటి దేశాలపై ఆధారపడాల్సి వస్తుందని కలలో కూడా అనుకోని పరిస్థితి. ప్రపంచంలోనే అత్యధిక రక్షణ బడ్జెట్ (సుమారు 83 బిలియన్ డాలర్లు) కేటాయించే దేశాల్లో ఒకటైన సౌదీ.. ఇప్పుడు తన రక్షణను తాను చూసుకోలేని దుస్థితి. అది కూడా ఒక చిన్న గెరిల్లా ముఠాగా చెప్పే హౌతీలు.. సౌదీ రక్షణ వలయాన్ని ఛేదించి.. నేరుగా సౌదీ రాజధాని రియాద్ మీద దాడులు చేస్తారని ఎవరూ అనుకోలేదు. అలాంటి పరిస్థితి ఇప్పుడు షాకింగ్ గా మారింది. ఇరాన్ సాయంతో హౌతీలు చెలరేగిపోతున్నట్లుగా చెబుతున్నారు. ఇరాన్ అందించే ఆయుధాలతో వ్యూహాత్మకంగా ఎత్తులు వేస్తూ సౌదీకి షాక్ ఇవ్వటం ద్వారా హౌతీ శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి ఇప్పుడు భిన్నమైన పద్ధతిలో అర్థమవుతున్నాయి. అదే సమయంలో ఇరాన్ ను తక్కువగా అంచనా వేయకూడదన్న విషయం అర్థమవుతోంది. సౌదీ అరేబియా రాజధాని రియాద్ మొదలుకొని పలు ప్రాంతాల్లో దాడులు చేస్తూ.. ఆ దేశ ప్రజలకు యుద్ధ భయాలను అనుభవంలోకి తేవటంలో హౌతీలు.. ఇరాన్ విజయవంతమైనట్లుగా చెబుతున్నారు. హౌతీల దాడులకు ముందు వరకు సౌదీ అరేబియా ఇమేజ్ ప్రపంచంలో వేరుగా ఉండేది. అత్యంత శక్తివంతమైన దేశంగా.. పశ్చిమాసియా రాజకీయాలను.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసించే ఒక తిరుగులేని సురక్షిత ప్రాంతంగా పేరుండేది. ప్రపంచంలోనే అతి పెద్ద చమురు ఎగుమతిదారుగా.. ప్రపంచ ఆర్థిక పరిస్థితిని సౌదీ నియంత్రించేదన్న ఇమేజ్ ఉండేది. అలాంటి సౌదీ చమురు క్షేత్రాల మీదా.. రవాణా మార్గాల మీదా హౌతీలు దాడులు చేస్తారని.. పట్టు సాధిస్తారని.. సౌదీని షేక్ చేస్తారన్న అంచనానే లేదు. అందుకు భిన్నమైన పరిణామాలతో అత్యంత సురక్షితమైన.. లాభదాయకమైన పెట్టుబడులకు కేంద్రంగా ఉన్న సౌదీ ఇప్పుడు సమస్యల్లో కూరుకుపోవటమే కాదు.. దాని భవిష్యత్తుపై సందేహాలు వ్యక్తమయ్యేలా చేసింది. మొత్తంగా తనను కెలికిన అమెరికాను.. ఆ దేశానికి అండగా నిలిచిన దేశాలకు ఇరాన్ తలనొప్పిగా మారటమే కాదు తనను దెబ్బ తీసే వారిని తాను వదలనన్న సందేశాన్ని సౌదీ రూపంలో ఇచ్చినట్లుగా చెబుతున్నారు.



# హిమాలయ హెచ్చరిక!

ఆగస్టు 26 ఉదయం 8:37 గంటలు. నేపాల్‌లోని లాంగ్‌టాంగ్ హిమాల్ ప్రాంతంలో లిరుంగ్ శిఖరం ఉత్తర వాలునుంచి సుమారు 600 మీటర్ల వెడల్పున్న మంచు, రాతి ముద్ద విడిపోయింది. 5,000 మీటర్లకు పైగా ఎత్తునుంచి దాదాపు 1.2 కిలోమీటర్లు లోయలోకి పడి, భోటే కోసి నదికి ఉపనది అయిన లెండే ఖోలాను అడ్డుకుంది. ఆ తాత్కాలిక ఆనకట్ట తెగి, బురద, శిథిలాలతో కూడిన వరద నిమిషాల్లోనే నేపాల్–చైనా సరిహద్దులోని రసువాగఢీ వద్దకు దూసుకొచ్చింది. సరిహద్దు కేంద్రం, వంతెనలు, జలవిద్యుత్ కేంద్రాలు, కఠ్మాండూను టిబెట్‌తో కలిపే ఏకైక రహదారిలో భాగాలు కొట్టుకుపోయాయి. అధికారిక అంచనాల ప్రకారం, ఈ విపత్తులో 1,300 మందికి పైగా మరణించగా, వేలాది మంది ఆచూకీ తెలియలేదు; ఆర్థిక నష్టం 4 నుంచి 7 బిలియన్ డాలర్లని నేపాల్ అధికారులు అంచనా వేశారు. అంతకుముందు సరస్సు ఏదీ లేకపోవడంతో, ముందస్తు హెచ్చరికకు వీలే లేకపోయింది. ఇదే నదిలో 14 నెలల్లో వరద రావడం ఇది రెండోసారని ఐసీఐఎంఓడీ శాస్త్రవేత్త ఒకరు పేర్కొన్నారు. ఈ ఘటనకు వాతావరణ మార్పు కూడా కారణమై ఉండవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారని రాయిటర్స్, బీబీసీ వంటి సంస్థలు నివేదించాయి. నేపాల్ ప్రపంచ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాల్లో కేవలం 0.1 శాతం వాటా మాత్రమే కలిగి ఉంది; తాను సృష్టించని సంక్షోభానికి ఆ దేశం మూల్యం చెల్లిస్తోంది. అందుకే అది.. పరిహారం కోరడం న్యాయమైన డిమాండ్.

ఈ విపత్తు వెనుక ఉన్న శాస్త్రీయ నేపథ్యం ఆందోళన కలిగించేది. హిందూకుష్, కారకోరం నుంచి హిమాలయాల వరకు విస్తరించిన 'ప్రపంచ సహజ ఉమ్మడి సంపద' అస్తిత్వ సంక్షోభంలో ఉందని ఈ ఘటన హెచ్చరిస్తోంది. ఆసియా ఎత్తైన పర్వత ప్రాంతాల్లో ఉష్ణోగ్రత దశాబ్దానికి 0.3 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరుగుతోందని, ఇది ప్రపంచ సగటుకు దాదాపు రెట్టింపని ఐపీసీసీ, ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించాయి. దీనివల్ల హిమానీనదాలు వెనక్కి తగ్గి, పర్వత వాలుల స్థిరత్వం, మౌలిక సదుపాయాల పటిష్ఠత దెబ్బతిని, నీటి భద్రత, జీవనోపాధులు, పర్యావరణ వ్యవస్థలకు ముప్పు పెరుగుతుంది. ఈ ఏడాది మార్చి 21న ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెన్ డెవలప్‌మెంట్ (ఐసీఐఎంఓడీ) విడుదల చేసిన నివేదిక, హిందూకుష్ హిమాలయ ప్రాంతంలో మంచు కరిగే వేగం 2000 సంవత్సరం నుంచి రెట్టింపైందని వెల్లడించింది. ఒకప్పుడు మైనస్ 6 నుంచి మైనస్ 20 డిగ్రీల మధ్య ఉన్న మంచు ఉష్ణోగ్రత ఇప్పుడు మైనస్ 2 డిగ్రీలకు దగ్గరగా ఉండటంతో, అది కరిగిపోయే అవకాశం చాలా పెరిగింది. కరిగిన నీరు మంచుపై సరస్సులుగా చేరి, 'మూలిన్స్' అనే నిలువు రంధ్రాల ద్వారా వందల మీటర్ల లోతుకు జారి, రాతి అడుగున ఒత్తిడితో కూడిన ద్రవపు పొరగా ఏర్పడుతుంది. ఈ పొర హిమానీనదాన్ని వేగంగా కిందకు జారేలా చేస్తుంది, లోపల ఏర్పడే నీటి ప్రవాహ మార్గాలు మంచును పగులగొట్టేంత యాంత్రిక బలాన్ని సృష్టిస్తాయి. అదేవిధంగా, హిమాలయాల్లో 'పర్మాఫ్రాస్ట్' (సున్నా డిగ్రీల వద్ద లేదా అంతకంటే తక్కువలో ఉండే నేల లేదా రాయి) పగుళ్లలో, రంధ్రాల్లో మంచును నింపి నిటారైన రాతి గోడలను సిమెంటులా పట్టి ఉంచుతుంది. వేడి పెరిగి అది నీరుగా మారితే, రాతి జారుడు, కొండచరియలు, శిథిలాల ప్రవాహాలు లోయలకు ముప్పుగా మారతాయి. ఆగస్టు 26న ఈ ఘటన సమయంలో అమెరికా భౌగోళిక సర్వే సంస్థ (యూఎస్‌జీఎస్) 5.2 తీవ్రతగల భూకంపానికి సమానమైన ప్రకంపనలను నమోదు చేసింది, తర్వాత అది హిమానీనదం కూలడం వల్లే వచ్చిందని విశ్లేషణలు నిర్ధారించాయి. ఇలాంటి కూలిపోవడం ఈ పర్వతాల్లో ఎక్కడైనా జరగవచ్చు, వేడెక్కడం వాటిని మరింత సంభావ్యం చేస్తుంది.

భారత హిమాలయ ప్రాంతానికి (ఐహెచ్ఆర్) ఈ హెచ్చరిక నేరుగా వర్తిస్తుంది. దశాబ్దాలుగా సుస్థిర, వాతావరణ మార్పులను తట్టుకునే, విపత్తులకు తావివ్వని అభివృద్ధి కోసం ఇచ్చిన పిలుపులను పట్టించుకోలేదు; ఫలితంగా హిమాచల్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల్లో వాతావరణ ప్రేరిత విపత్తులు తరచుగా, తీవ్రంగా సంభవిస్తున్నాయి. ఇలాంటి కూలిపోవడాలను నివారించే సాంకేతికత ఏదీ లేదు; అందువల్ల దిగువ సమాజాలపై వాటి ప్రభావాన్ని తగ్గించడమే నిజమైన మార్గం. దానికి ప్రాంతీయ సహకారం, రియల్ టైమ్ సమాచార మార్పిడికి ఉమ్మడి వ్యవస్థ అవసరం. ఎత్తైన ప్రాంతాల్లో ఉపగ్రహ, డ్రోన్ నిఘా ద్వారా కొండ పగుళ్లు, పర్మాఫ్రాస్ట్ కరగడం, హిమానీనద అస్థిరత తొలి సంకేతాలను పసిగట్టాలి. హిమానీనద నదుల వెంట ధ్వని, జల సెన్సర్లు ఏర్పాటు చేసి, అకస్మాత్తు కదలికలు, వరద ఉద్ధృతిని గుర్తించి దిగువ ప్రజలను తక్షణం హెచ్చరించాలి. హిమానీనద సరస్సులను నిరంతరం పర్యవేక్షించి, సాధ్యమైనచోట ఇంజినీరింగ్ పద్ధతుల్లో నీటిని తరలించాలి. జలవిద్యుత్ విధానాన్ని పునఃపరిశీలించాలి. అవయ్ శుక్లా కమిటీ, రవి చోప్రా కమిటీ రెండూ 2,200 మీటర్లకు పైగా ఎత్తున భారీ జలవిద్యుత్ ప్రాజెక్టులను పరిమితం చేయాలని, లేదా అక్కడి నిర్మాణ కార్యకలాపాలను వివరమైన నిపుణుల సమీక్షకు లోబడి చేయాలని సిఫార్సు చేశాయి. ఈ నేపథ్యంలో హిమాచల్ ప్రదేశ్ లాహౌల్–స్పితి జిల్లా కోక్సార్ గ్రామం సమీపంలో, 3,140 మీటర్ల ఎత్తున పీర్ పంజాల్ శ్రేణి ఏటవాలు గుండా 8.7 కిలోమీటర్ల సొరంగంతో ప్రతిపాదించిన చీనాబ్–బియాస్ నదుల అనుసంధాన ప్రాజెక్టును సునిశితంగా పునఃపరిశీలించాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. సింధు వ్యవస్థలోని పశ్చిమ నదుల నుంచి మరింత నీటిని మళ్లించే ఈ ప్రాజెక్టుకు వ్యూహాత్మక, నీటి భద్రత కోణాలున్నాయి. అది కాగితంపై తార్కికంగా అనిపించవచ్చు. కానీ పెళుసైన హిమాలయ పర్యావరణంలో ఉన్న ఈ ప్రాజెక్టు ప్రభావాల దృష్ట్యా, దాన్ని నివారించగలిగే అవకాశం కూడా ఉందని నిపుణులు అంటున్నారు; గత నవంబర్‌లో లాహౌల్–స్పితి డిప్యూటీ కమిషనర్ కూడా "మనం హిమానీనద సరస్సు విస్ఫోటనం (జీఎల్ఓఎఫ్) మీద కూర్చున్నాం" అని హెచ్చరించారు. అభివృద్ధి, ఇంధన, నీటి భద్రత అవసరాలు కాదనలేనివే; కానీ ఐహెచ్ఆర్‌లో ప్రతి అభివృద్ధి కార్యకలాపాన్ని హిమాలయాల మారుతున్న భౌగోళిక వాస్తవాల వెలుగులో మదింపు చేయాలి. ప్రతి ప్రాజెక్టు పర్యావరణ ప్రభావం, విపత్తు నిరోధకత, వాతావరణ తట్టుకునే సామర్థ్యం కఠినంగా పునఃమదింపు చేసే వరకు కొత్త నిర్మాణాలపై తాత్కాలిక నిలుపుదల విధించాలన్న డిమాండ్ ఎంత కఠినంగా అనిపించినా, నేపాల్ విషాదం తర్వాత దాన్ని కొట్టిపారేయడం కష్టం. ఆగస్టు 26 మనకు గుర్తుచేసింది: పర్వతాలు హెచ్చరిస్తాయి, వినాల్సింది మనమే!

## పనికొచ్చే పలుకు




# ఈ రీల్స్ చూసి.. రీఛార్జ్ కాలేరు!

"రెండు వారాల్లో పొట్ట కొవ్వు మాయం!" "ఆరు వారాల్లో సిక్స్ ప్యాక్ గ్యారెంటీ!" స్క్రోల్ చేస్తుంటే ఇలాంటి రీల్స్ రోజుకు పదైనా తగులుతాయి. థంబ్‌నెయిల్‌లో షర్ట్ లేని సూపర్ గై.. "ఈ ఒక్క ట్రిక్ ఫాలో అవ్వండి" అంటూ నవ్వుతూ ఉంటాడు. ఇంకో రీల్‌లో, "ఇది తాగితే పొట్ట కరిగిపోతుంది" అని సీసా చూపిస్తారు. మనం "సరే, రేపటి నుంచి స్టార్ట్" అనుకుంటాం. ఏడో రోజుకే అద్దంలో చూసి, "ఏం మారలేదు, నాకు సెట్ కాద"ని ఆపేస్తాం.

ఐదేళ్ల శ్రమ, ఒక్క వారంలో కావాలి

చాలామంది ఐదేళ్లపాటు కష్టపడి సాధించాల్సిన దేహదారుఢ్యాన్ని ఒక్క వారంలోనే కోరుకుంటారు. ఐదు వారాలైనా గడవకముందే ఓపిక లేక మానేస్తారు. ఇది కొత్త ఫోన్‌కు ఒక్క రోజు ఛార్జింగ్ పెట్టి, "ఎందుకు ఇంకా ఎక్కువ బ్యాటరీ రాలేదు?" అని కోపగించుకోవడం లాంటిది. శరీరం కూడా అలాగే పనిచేస్తుంది: కండరాలు పెరగడానికి నెలలు పడుతుంది, అలవాట్లు స్థిరపడటానికి ఇంకా ఎక్కువ.

రీల్స్ ఎందుకు అబద్ధం చెబుతాయి?

ఒక విషయం గుర్తుంచుకోండి: అలాంటి రీల్ చేసినవారు ఆ శరీరాన్ని ఒక్క రీల్ కోసం తయారు చేసుకోలేదు. ఏళ్ల తరబడి వ్యాయామం, నిద్ర, ఆహార నియమాలు పాటిస్తూ ఉండొచ్చు, లేదా లైటింగ్, యాంగిల్, ఫిల్టర్ మాయ కావచ్చు. పైగా శరీరంలోని ఒక్క భాగం (పొట్ట) నుంచి మాత్రమే కొవ్వును కరిగించడం సాధ్యం కాదని ఆరోగ్య నిపుణులు చెబుతారు. "రెండు వారాల్లో రిజల్ట్" అనేది వాళ్ల వ్యూస్‌కు మాత్రమే రిజల్ట్ ఇస్తుంది, మీ శరీరానికి కాదు. ప్రతి "షార్ట్‌కట్"కు ధర ఉంటుంది: అది డబ్బు కావచ్చు, ఆరోగ్యం కావచ్చు.

ఫిట్‌నెస్ ఒక ప్రాసెస్, ప్రాజెక్ట్ కాదు

ఫిట్‌నెస్ అనేది ఒక గమ్యం కాదు, అదొక సుదీర్ఘ ప్రక్రియ. దీనికి నిరంతర శ్రమ, సహనం అవసరం. ఇది గేమింగ్‌లో లెవెల్ అప్ అయినట్టే: ఒక్క రోజులో లెవెల్ 100 రాదు, రోజూ ఆడుతూ, ప్రాక్టీస్ చేస్తూ, తప్పుల నుంచి నేర్చుకుంటూ ఎదుగుతారు. జిమ్‌కు వెళ్లిన రోజు, మంచి నిద్ర, సరైన ఆహారం, నీళ్లు తాగడం –ఇవన్నీ చిన్న చిన్న పాయింట్లు. పాయింట్లు పేరుకుపోతేనే మార్పు కనిపిస్తుంది.

లైఫ్‌స్టయిల్‌ను ఎలా మార్చుకోవాలి?

చిన్నగా మొదలుపెట్టండి: రోజూ ముప్పై నిమిషాల నడక, లేదా పది నిమిషాల వ్యాయామం. లక్ష్యం చిన్నదైతే మానేయడం కష్టం.

కాలాన్ని కొలవండి, ఫలితాన్ని కాదు: "ఈ వారం ఎన్ని రోజులు చేశాను?" అని లెక్క వేసుకోండి, "ఎన్ని కిలోలు తగ్గాను?" కాదు.

నిద్ర, ఆహారం కూడా ఫిట్‌నెస్సే: రాత్రి సరిగ్గా నిద్రపోకుండా జిమ్‌లో ఎంత కష్టపడినా ఫలితం తక్కువ.

ఇతరులతో పోల్చుకోకండి: మీ ప్రయాణం మీది. నిన్నటి మీతో పోల్చుకోండి.

శరీరానికి సంబంధించిన పెద్ద మార్పులకు ముందు, అవసరమైతే డాక్టర్ లేదా అర్హత కలిగిన ట్రైనర్ సలహా తీసుకోండి.

చివరిగా ఒక మాట

రీల్స్ రెండు వారాల్లో మాయ చేస్తాయి, జీవితం రెండేళ్లలో ఫలితం ఇస్తుంది. కాబట్టి ఆరు వారాల్లో సిక్స్ ప్యాక్ కోసం కాదు, ఆరేళ్ల ఆరోగ్యం కోసం ఈ రోజు ఒక అడుగు వేయండి. ఓపికగా నడిచేవాడు ఆలస్యంగా చేరినా, గమ్యానికి చేరతాడు, షార్ట్‌కట్ వెతికేవాడు దారిలోనే అలసిపోతాడు.

# ముందుంది.. మహా చమురు సెగ?



రియాద్ విమానాశ్రయంపై హూతీల క్షిపణి దాడిలో 13 మంది మరణించగా, బ్రెంట్ ముడిచమురు ధర 106 డాలర్లను దాటింది. సౌదీని కాపాడేందుకు పాక్, టర్కీ బలగాలు సిద్ధమవుతుండగా, హర్మూజ్, బాబ్ ఎల్ మండెబ్ జలమార్గాలపై అనిశ్చితి కొనసాగుతోంది. ఈ యుద్ధమేఘాల సెగ ప్రపంచ వృద్ధికే కాదు, భారత దిగుమతుల బిల్లుకూ తగులుతోంది.

అక్టోబర్ 10న, శనివారం, సౌదీ రాజధాని రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ మద్దతున్న యెమెన్ హూతీ తిరుగుబాటుదారులు జరిపిన క్షిపణి, డ్రోన్ దాడిలో 13మంది మరణించారని, 300 మందికి పైగా గాయపడ్డారని సౌదీ పౌర విమానయాన అధికారులు ప్రకటించారు. ఇటీవలి కాలంలో సౌదీపై జరిగిన అత్యంత తీవ్ర దాడుల్లో ఇదొకటి. అక్టోబర్ 8న అదే విమానాశ్రయంపై జరిగిన దాడిలో ముగ్గురు సౌదీ పౌరులు (పైలట్ సహా) మరణించగా, ఆదివారం మరో దాడిలో ఒకరు మరణించినట్టు అధికారులు తెలిపారు. ఈనెల 17 వరకు రియాద్ విమానాశ్రయం మూసివేసే ఉంటుందని నివేదికలు చెబుతున్నాయి. సౌదీ విమానాశ్రయాలు, గగనతలాన్ని వాడొద్దని హూతీలు మళ్లీ హెచ్చరించారు (మక్కా, మదీనాలకు మినహాయింపు). ఈ దాడుల ప్రభావం ఇంధన మార్కెట్లపై వెంటనే పడింది: అక్టోబర్ 12న బ్రెంట్ ముడిచమురు ధర 1.8 శాతం పెరిగి బ్యారెల్‌కు 106.65 డాలర్ల వద్ద ముగిసింది. సెప్టెంబర్ 15 తర్వాత ఇదే అత్యధికం. హర్మూజ్ జలసంధి సమీపంలో, ఒమన్ తీరంలో ఒక చమురు నౌకపై డ్రోన్ దాడి కూడా జరిగింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయనడానికి ఇవన్నీ సంకేతాలు. హూతీలు కొద్దిరోజులుగా సౌదీ ఇంధన, ఇతర మౌలిక వసతులపై దాడులు చేస్తున్నారు. ఎర్ర సముద్రం తీరంలో కీలక ప్రాంతాలను, బాబ్ ఎల్ మండెబ్ జలసంధిని తాము అధీనంలోకి తెచ్చుకున్నామని వారు చెబుతుండగా, సౌదీ మద్దతున్న యెమెన్ ప్రభుత్వ బలగాలు మోఖా పోర్టును, జలసంధి సమీపంలోని కొన్ని పట్టణాలను తిరిగి స్వాధీనం చేసుకున్నామని ప్రకటించాయి; ఆ ప్రాంతంపై పట్టు ఎవరిదన్నది ఇంకా తేలలేదు. ఈ పరిస్థితుల్లో ఆగస్టు 7న సంతకం చేసిన 'మక్కా సంయుక్త రక్షణ ఒప్పందం' మేరకు, అక్టోబర్ 5న రియాద్‌లో అత్యవసరంగా సమావేశమైన సౌదీ, పాకిస్తాన్, టర్కీ ప్రతినిధులు, "నిరోధక చర్యలు" అమలు చేసి, బలగాలను సౌదీకి వేగంగా తరలించాలని నిర్ణయించారు. అయితే పాక్ సైనికులు యెమెన్‌లోకి ప్రవేశించి హూతీలపై దాడులు చేయరని ఇస్లామాబాద్ స్పష్టం చేసింది. టర్కీ విదేశాంగ మంత్రి హకాన్ ఫిదాన్ కూడా, తమ సైనిక బృందాలు వైమానిక రక్షణ, సాంకేతిక సహాయం వంటి సౌదీ అవసరాలను అంచనా వేస్తున్నాయని చెబుతూ, విదేశాల్లో దాడులకు సైనికులను పంపబోమని ప్రకటించారు.

ఈ రేఖ ఎంత సన్నగా ఉందో గమనించాలి. రక్షణాత్మక చర్యలు ఎప్పుడైనా ప్రతిదాడులుగా మారవచ్చు. పాక్, టర్కీలు నేరుగా యెమెన్ కదనరంగంలోకి దిగితే పోరు విస్తరించే ప్రమాదముంది; సౌదీ యుద్ధాన్ని తీవ్రతరం చేస్తే, హూతీలకు దన్నుగా ఇరాన్ రంగంలోకి దిగే అవకాశాన్నీ కొట్టిపారేయలేం. అప్పుడు పశ్చిమాసియా మరోసారి మండిపోతుంది. ఇరాన్–అమెరికా యుద్ధం ఇప్పటికే ఎనిమిదో నెలలో ఉంది; హర్మూజ్ జలసంధిలో ఆంక్షలు, నౌకలపై దాడులు చమురు సరఫరాలను సన్నగిల్లేలా చేశాయి. సెప్టెంబర్‌లో గల్ఫ్ ఎగుమతులు యుద్ధానికి ముందు స్థాయికి దగ్గరగా కోలుకున్నా, ఈ వారం నౌకా దాడులు ఆ ఆశలను దెబ్బతీశాయి. పాక్, టర్కీల వేగవంతమైన మోహరింపు నిర్ణయం పార్లమెంటు ఓటింగ్ లేకుండానే సాగిందని రాయిటర్స్ నివేదించింది; 2015లో ఇదే ప్రశ్నను పాక్ పార్లమెంటు తేల్చిన నేపథ్యంలో, ఈసారి కూడా పార్లమెంటరీ చర్చ అవసరమని నిపుణులు అంటున్నారు. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఎంత దెబ్బతీయగలదో ప్రపంచ బ్యాంకు జూన్ నివేదిక చూపిస్తోంది. ఆ నివేదిక ప్రకారం 2026లో ప్రపంచ వృద్ధి రేటు 2.5 శాతానికి పరిమితమవుతుంది, ఇది కోవిడ్ తర్వాత కనిష్ఠం. ఈ అంచనా బ్రెంట్ ధర సగటున 94 డాలర్లుగా ఉంటుందని, జులై చివరికల్లా సరఫరా అవాంతరాలు తగ్గుతాయని ఊహించింది; కానీ ధర ఇప్పుడు 106 డాలర్లకు పైగా ఉంది. అవాంతరాలు ఎక్కువకాలం కొనసాగి ధర సగటున 115 డాలర్లకు చేరితే వృద్ధి 2.1 శాతానికి తగ్గి, ద్రవ్యోల్బణం 4.4 శాతానికి చేరుతుందని, ఇంధన షాక్ ఆర్థిక మార్కెట్లకు వ్యాపిస్తే వృద్ధి 1.3 శాతానికి పడిపోతుందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. గోల్డ్‌మన్ సాక్స్ డిసెంబర్ నాటికి బ్రెంట్ ధర అంచనాను 85నుంచి 90 డాలర్లకు పెంచింది.

ఈ సెగ భారత్‌కు నేరుగా తగులుతోంది. భారత్ ముడిచమురులో సుమారు 40 శాతం, ఎల్ఎన్‌జీలో 60 శాతం, ఎల్‌పీజీలో 90 శాతం మధ్యప్రాచ్యం నుంచి హర్మూజ్ మీదుగా దిగుమతి చేసుకుంటుందని నివేదికలు చెబుతున్నాయి. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ సెల్ (పీపీఏసీ) గణాంకాల ప్రకారం, ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో భారత ముడిచమురు దిగుమతుల బిల్లు 61 శాతం పెరిగి 49.8 బిలియన్ డాలర్లకు చేరింది, దిగుమతి పరిమాణం 4 శాతం తగ్గినప్పటికీ. ఏప్రిల్–ఆగస్టులో ఈ బిల్లు 48 శాతం పెరిగి 74.8 బిలియన్ డాలర్లయింది. ఈ భారం ద్రవ్యోల్బణం, కరెంట్ ఖాతా లోటు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై ఒత్తిడి పెంచుతుంది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాలి. ఇంధన భద్రత కోసం చమురు దిగుమతి వనరులను విస్తరించడం (జూన్‌లో భారత్ రాయితీపై రష్యా చమురు కొనుగోళ్లు పెంచింది), వ్యూహాత్మక నిల్వలను బలోపేతం చేయడం, పునరుత్పాదక ఇంధనంపై వేగం పెంచడం అవసరం. గల్ఫ్‌తో వాణిజ్యంపై, అక్కడ పనిచేస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై ప్రభావాన్ని కూడా ప్రభుత్వం నిశితంగా అంచనా వేయాలి. సౌదీ–హూతీల పోరులో పాకిస్తాన్ పాత్రనూ, దక్షిణాసియా సమీకరణాలపై దాని ప్రభావాన్నీ గమనించాలి: పాక్ ఒకవైపు సౌదీ రక్షణకు, మరోవైపు ఇరాన్–అమెరికా మధ్య మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్న ద్వంద్వ పాత్రలో ఉంది; ఆ సమతుల్యత చెదిరితే ప్రాంతమంతా అస్థిరమవుతుంది. అంతిమంగా, ఈ యుద్ధానికి సైనిక పరిష్కారం కనిపించడం లేదు. రియాద్ విమానాశ్రయంలో పౌరుల ప్రాణాలు పోవడం ఖండించాల్సిన అంశం; అదే సమయంలో యెమెన్ ప్రజలు కూడా సంఘర్షణలో నలిగిపోతున్నారన్న వాస్తవాన్ని మరువకూడదు. ప్రపంచ శాంతికి, అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతకరమవుతున్న ఈ యుద్ధాలకు ముగింపు పలికేందుకు అన్ని దేశాలు ఇకనైనా ఏకతాటిపైకి రావాలి; భారత్ తన దౌత్య పలుకుబడిని ఉపయోగించి కాల్పుల విరమణ, చర్చల దిశగా ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలి! ■



చెప్పాల్సిన చోట 'నో' చెప్పడం ప్రాక్టీస్ చేయాలి. లేదంటే -లైఫ్‌లో సంతృప్తిమిగల్చని 'యస్'లే మిగులుతాయి. ఎదుటివారు నిరాశ చెందకూడదని వారు అడిగిన ప్రతీదానికి మీరు 'సరే' అంటారు. కానీ ఆ తర్వాత అలా ఒప్పుకున్నందుకు రోజంతా లేదా వారం మొత్తం బాధపడుతూ గడుపుతారు. నిజానికి ఎవరో ఒకరికి నిరాశ ఎదురుకాక తప్పదు. అందరి సంతోషానికి మీరే బాధ్యత వహించకండి. మీకు మీరు ప్రాధాన్యం ఇచ్చుకోండి. అలా ప్రాధాన్యం ఇచ్చుకోవడానికి ఎదుటివారి అవసరాలు అడ్డొస్తే.. నిర్మొహమాటంగా 'నో' చెప్పగలగాలి. అందుకు -కొంత ప్రాక్టీస్ చేస్తే తప్పేమీ కాదు.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# కెనడా బామ్మ కొత్త ప్రపంచ రికార్డు!




మనం ఐదు నిమిషాల ప్లాంక్‌కే వణుకుతుంటే, కెనడాలోని అల్బెర్టాకు చెందిన 61 ఏళ్ల డొన్నాజీన్ వైల్డ్ అనే 12 మంది మనవళ్ల బామ్మ, ఏకంగా ఐదు గంటలు ప్లాంక్ పొజిషన్‌లో నిలిచింది! అమెరికాలోని ఉటాలో జరిగిన హంట్స్‌మన్ వరల్డ్ సీనియర్ గేమ్స్ ప్రారంభోత్సవంలో, 2024లో తానే సాధించిన 4 గంటల 30 నిమిషాల రికార్డును దాదాపు 30 నిమిషాలు మించి బద్దలు కొట్టింది. 15 ఏళ్ల క్రితం మణికట్టు విరిగినప్పుడు కట్టు వేసుకుని ప్లాంక్ మొదలుపెట్టిందట. ప్లాంక్‌లో ఉండగానే సినిమాలు చూసేదని, పిల్లల పేపర్లు దిద్దేదని చెబుతోంది. రోజుకు నాలుగైదు గంటల సాధనే రహస్యం! ఈ కొత్త రికార్డు ఇంకా గిన్నిస్ ఆమోదం కోసం వేచి ఉంది.

# బొప్పాయిని తిన్నతర్వాత వీటిని తింటే.. ఆస్పత్రి పాలవడం ఖాయం



బొప్పాయిలో పాపైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పొట్టలోని పొరను ఆరోగ్యంగా ఉంచుతుంది, అనేక చర్మ సమస్యలను నయం చేస్తుంది. దాంతో పాటు కడుపుని చల్లబరచడంతో పాటు, మలబద్ధకం, పైల్స్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అయితే బొప్పాయి తిన్న తర్వాత తప్పక నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి. అవి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు.

**బొప్పాయి తిన్న తర్వాత ఏం తినకూడదు:**

**1. బొప్పాయి తిన్న తర్వాత పాలు తాగొచ్చా..?**

బొప్పాయి తిన్న తర్వాత పాలు తాగడం మానుకోవాలి. ఎందుకంటే బొప్పాయి, పాలు రెండూ కలిసి మిమ్మల్ని మలబద్ధకం లేదా కడుపు నొప్పికి గురి చేస్తాయి. ఇది ఆకస్మిక అజీర్ణం, ఉబ్బరం, విరేచనాలకు కారణమవుతుంది. కాబట్టి బొప్పాయి తిన్న తర్వాత పాలు తాగడం మానేయాలి.

**2. బొప్పాయి తిన్న తర్వాత టీ తాగాలా?**

బొప్పాయి తిన్న తర్వాత టీ తాగడం వల్ల పాపైన్ ఎంజైమ్‌తో చర్య జరుపుతుంది. ఇది చాలా సమస్యలను కలిగిస్తుంది. దీంతో పాటు, టీ ఆకులలో కాటెచిన్లు ఉంటాయి. ఇవి పాపైన్ సమ్మేళనంతో కలిసి గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తుంది.

**3. బొప్పాయి తర్వాత గుడ్డు తినొచ్చా?**

బొప్పాయి తిన్న తర్వాత కోడిగుడ్లు తినడం వల్ల చాలా ఇబ్బందులు వస్తాయి. విటమిన్ సి, పాపైన్ ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉండే ఈ బొప్పాయిలో, ప్రోటీన్స్, ఒమేగా-3లో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండింటినీ ఒకేసారి తినడం వల్ల కడుపులో గందరగోళం ఏర్పడుతుంది. ఇది మిమ్మల్ని చాలా కాలం పాటు అనారోగ్యానికి గురి చేస్తుంది. అజీర్ణం, వికారం, మలబద్ధకం, వాంతులు వంటి సమస్యలను కలిగిస్తుంది.

**4. బొప్పాయి తిన్న తర్వాత పెరుగు తినాలా?**

బొప్పాయి తిన్న తర్వాత పెరుగు తినడం వల్ల శారీరకంగా హాని కలుగుతుంది.

కానీ ఆయుర్వేద దృక్కోణంలో, బొప్పాయి వేడిగా ఉంటుంది, పెరుగు చాలా చల్లగా ఉంటుంది. అందుకే వీటిని కలిపి తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.

**5. బొప్పాయి తిన్న తర్వాత నిమ్మకాయ తినొచ్చా?**

బొప్పాయి, నిమ్మకాయలు కలిసి మీ శరీరంలో హిమోగ్లోబిన్ లోపాన్ని కలిగించే విష సమ్మేళనాన్ని ఏర్పరుస్తాయి. ఈ లోపం రక్తహీనత రూపంలో ఉండవచ్చు. ఇది మిమ్మల్ని చాలా కాలం పాటు అనారోగ్యానికి గురి చేస్తుంది. కాబట్టి, బొప్పాయి తిన్న తర్వాత వీటిని తినకుండా ఉండండి.



# పైల్స్ ఉన్నోళ్లు దోశ గింజలు తింటే.. ఎంత మంచిదో తెలుసా

మీరు ఇంతకు ముందు దోసకాయ గింజలు తిన్నారా? చాలా మందికి తెలియని ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ విత్తనాలలో అనేక రకాలైన ఆరోగ్యానికి సహాయపడే కారకాలున్నాయి. దీనిలో ఫైబర్ కలిగి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇది భేదిమందు లక్షణాలను కలిగి ఉంటుంది. అయితే పైల్స్ సమస్యతో బాధపడే వారికి ఈ దోసకాయ గింజలను తినడం ఎంత వరకు మంచిదో ఇప్పుడు చూద్దాం.

**పేగు కదలికను వేగవంతం చేస్తాయి**

దోసకాయ గింజలు ప్రేగు కదలికను వేగవంతం చేస్తాయి. వాస్తవానికి, ఇందులో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది కడుపులోని నీటిని గ్రహిస్తుంది, మలానికి అదనపు మొత్తాన్ని జోడించడం ద్వారా ప్రేగు కదలికను వేగవంతం చేస్తుంది. ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. పైల్స్ లక్షణాలను తగ్గిస్తుంది. నొప్పి, పేగు కదలికలలో ఉబ్బరం వంటివి కూడా తగ్గిస్తుంది.

**భేదిమందులా పనిచేస్తాయి**

దోసకాయ గింజలు భేదిమందులా పనిచేస్తాయి. అంటే పొట్టలోని మలాన్ని పలుచన చేసి సులభంగా బయటకు తీయడంలో సహాయపడుతుంది. ఈ విత్తనాలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ప్రేగు కదలికలను సులభతరం చేస్తాయి, కడుపుని శుభ్రపరచడంలో సహాయపడతాయి.

**దోసకాయ గింజలను ఎలా ఉపయోగించాలి**

దోసకాయ గింజలను అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. ముందుగా, మీరు ఈ విత్తనాలను చూర్ణం చేయాలి. వాటిని నీటిలో వేసి ఒక రకమైన పానీయంలాగా చేయాలి. రెండవది, మీరు ఈ విత్తనాలను నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో నల్ల ఉప్పుతో తినవచ్చు. పొట్టను సులువుగా శుభ్రం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

పండ్లల్లో రారాజు మామిడిపండు. వేసవి కాలంలో మామిడి పండ్లు నోటిని ఊరిస్తాయి. మ్యాంగ్ ను చూసి టెంప్ట్ అవ్వని వాళ్లు ఉండరంటే అతిశయోక్తికాదు. కొందరైతే మామిడి పండ్లు జుర్రుకుంటూ తినేస్తుంటారు. మరికొందరు పండ్లను జ్యూస్ లుగా చేసుకుని మామిడి టేస్ట్ ను ఎంజాయ్ చేస్తారు. ఇంకొందరు.. మ్యాంగో షేక్ ను ఆస్వాదిస్తారు. సాధారణంగా మ్యాంగో షేక్ ను పాలతో తయారు చేస్తారు. కానీ పాలకు బదులుగా పెరుగుతో మ్యాంగో షేక్ ను ఎలా తయారు చేస్తారో..పెరుగుతో తయారు చేసిన మ్యాంగో షేక్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.



# పూదీనా మఖానా మ్యాంగో షేక్ టేస్ట్‌కు టేస్ట్..ఆరోగ్యానికి ఆరోగ్యం..

**పుదీనా మఖానా మ్యాంగో షేక్ ఎలా తయారు చేయాలంటే..**

మామిడి షేక్ చేయడానికి పెరుగు, మఖానా, చక్కెర, మామిడిపండ్లు అవసరం. పెరుగులో మామిడిపండు ముక్కలు వేసి మిక్సీ పట్టాలి. మఖానాను ముందుగా నీళ్లలో నానబెట్టాలి. నానబెట్టిన మఖానా బాగా నానిన తర్వాత వాటికి కొన్ని నీటిని కలపాలి. పైన పుదీనా ఆకులు, పంచదార, నల్ల ఉప్పు లేదా ఉప్పు వేయాలి. వీటన్నింటినీ కలిపి మిక్సీ చేస్తే మ్యాంగో షేక్ రెడీ.

**పుదీనా మఖానా మామిడి షేక్ వల్ల ప్రయోజనాలు:**

**ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది**

పుదీనా మఖానా ం

మ్యాంగో షేక్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. జీర్ణక్రియ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మ్యాంగో షేక్ పొట్టను శుభ్రం చేయడంతో పాటు బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ కోసం ఖచ్చితంగా మ్యాంగో షేక్ తాగండి.

**ఈ మాంగోషేక్ ప్రోబయోటిక్**

మ్యాంగో షేక్ ప్రోబయోటిక్స్‌తో నిండి ఉంటుంది. ఆరోగ్యానికి అనేక విధాలుగా పని చేస్తుంది. మ్యాంగో షేక్లో పెరుగును కలపడం ద్వారా ప్రోబయోటిక్, గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. ఈ ప్రోబయోటిక్ కడుపుని చల్లబరుస్తుంది. వేసవిలో కడుపులో వచ్చే సమస్యలను నివారిస్తుంది.

**డీ హైడ్రేషన్ ను నివారిస్తుంది.**

మ్యాంగో షేక్ డీ హైడ్రేషన్ను నివారిస్తుంది. శరీరానికి తాజాదనాన్ని తెస్తుంది. అన్ని అవయవాలను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడుతుంది. మ్యాంగో షేక్ పాదాల మంటను తొలగించడమే కాకుండా చర్మ సమస్యలను నయం చేస్తుంది.

# ప్రపంచకప్ జట్టులో కోహ్లీ, రోహిత్.. బీసీసీఐ రెండు కండిషన్లు

- ఆటగాళ్ల ఎంపికలో వయసు కంటే ఫిట్‌నెస్, ప్రదర్శనే ముఖ్యమన్న బీసీసీఐ అధ్యక్షుడు
- తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని స్పష్టీకరణ
- గిల్‌కు సీనియర్ల అనుభవం ఉపయోగపడుతుందన్న మన్హాస్
- బౌలింగ్ బాధ్యతల్లో బుమ్రా కీలకంగా మారగలడని వ్యాఖ్య
- ప్రపంచకప్ విజయానికి బౌలింగ్, ఫీల్డింగ్ కీలకమని కైఫ్ స్పష్టీకరణ



2027 వన్డే ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారా? వయసు మీద పడుతున్న నేపథ్యంలో ఈ ఇద్దరు సీనియర్ల ఎంపికపై కొంతకాలంగా చర్చ సాగుతోంది. అయితే, వయసు ఒక్కటే ఆటగాడి ఎంపికకు ప్రాతిపదిక కాకూడదని బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ స్పష్టం చేశారు. ఫిట్‌నెస్, ప్రదర్శనే కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే.

### ఫిట్‌నెస్, ప్రదర్శనకే ప్రాధాన్యం

ప్రపంచకప్ జట్టు ఎంపికపై బీసీసీఐ నేరుగా వ్యాఖ్యానించలేదని మన్హాస్ తెలిపారు. తుది నిర్ణయం సెలెక్టర్లు, కోచ్‌లదేనని చెప్పారు. అయితే, తన అభిప్రాయం ప్రకారం ఆటగాడి ఫిట్‌నెస్, మైదానంలో ప్రదర్శనే ఎంపికకు ప్రామాణికాలని స్పష్టం చేశారు. జట్టు కోసం ఆడుతూ విజయాలు అందించే సత్తా ఉంటే వయసును అడ్డంకిగా చూడకూడదని అభిప్రాయపడ్డారు.

### గిల్‌కు సీనియర్ల అండ

వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కోహ్లీ, రోహిత్, హార్దిక్ పాండ్యా వంటి అనుభవజ్ఞుల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని మన్హాస్ అన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా

వంటి ఆటగాళ్లు బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించగలరని పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ బాధ్యతలను సమర్థంగా పంచుకోవడం జట్టుకు మేలు చేస్తుందని చెప్పారు. ఒత్తిడిలో కీలక సందర్భాల్లో సత్తా చాటిన ఆటగాళ్లు జట్టులో ఉండటం మంచి కలయిక అని అభిప్రాయపడ్డారు.

### బౌలింగ్, ఫీల్డింగే కీలకం: కైఫ్

మాజీ భారత బ్యాటర్ మహమ్మద్ కైఫ్ సైతం ప్రపంచకప్‌పై తన అభిప్రాయాలను వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో పిచ్‌లు గతంతో పోలిస్తే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో బౌలింగ్ విభాగం నాణ్యతే విజయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచకప్ గెలవాలంటే బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. కోహ్లీ, రోహిత్ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# ఆస్ట్రేలియా చేతిలో సౌతాఫ్రికా ఓటమి.. WTC ఫైనల్ రేసులో భారత్‌కు కలిసొచ్చే అంశాలివే!

దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా జట్టు అద్భుత విజయంతో ప్రారంభించింది. డర్బన్ వేదికగా కింగ్స్‌మీడ్ మైదానంలో (2026 అక్టోబర్ 13, మంగళవారం) ముగిసిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. మాట్ రెన్‌షా సెంచరీతో పాటు హాఫ్ సెంచరీతో అదరగొట్టగా.. స్టార్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ ఏకంగా 6 వికెట్ల హాల్‌తో చెలరేగి సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (WTC 2025-27) పట్టికలో తన అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

### ఆస్ట్రేలియా విజయం భారత్‌కు కలిసొచ్చేనా?:

డర్బన్ టెస్టులో సౌతాఫ్రికా ఓటమితో టీమిండియా శిబిరంలో కొంత ఊరట లభించింది. ప్రొటిస్ జట్టు ఓడిపోవడంతో వారి విజయాల శాతం (PCT) దెబ్బతిని 60 శాతానికి పడిపోయింది. సొంతగడ్డపై ప్రోటీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఎదురైన పరాజయంతో భారత్ కష్టాల్లో పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఔజ ఫైనల్ రేసులో నిలవాలంటే టీమిండియాకు ప్రతీ మ్యాచ్ ఎంతో కీలకం కానుంది. చిన్న పొరపాటు జరిగినా ఫైనల్ వెళ్లే అవకాశాలు గల్లంతయ్యే ప్రమాదం ఉంది.

భారత్ ఆడే నెక్ట్స్ మ్యాచ్‌లు:



ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో టీమిండియా ఇంకా 7 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది.

### న్యూజిలాండ్‌తో వారి గడ్డపై 2 టెస్టులు

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో స్వదేశంలో 5 టెస్టులు

కొలంబోలో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న శుభ్?మన్ గిల్ నేతృత్వంలోని భారత్.. ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టాలి.. ఒకవేళ ఇండియా తన తదుపరి సిరీస్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలపై విజయాలు సాధిస్తే.. డైరెక్టుగా టాప్-2లోకి దూసుకెళ్లే అవకాశం ఉంది.

ఆస్ట్రేలియా: ప్యాట్ కమ్మిన్స్ సేన 11 మ్యాచ్‌లలో 108 పాయింట్లతో, 81.82 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

న్యూజిలాండ్: 72.22 శాతంతో రెండో స్థానంలో ఉంది.

భారత్: ప్రస్తుతం 51.52 శాతంతో ఐదో స్థానంలో ఉంది.

సౌతాఫ్రికా తాజా ఓటమితో 60 శాతానికి పడిపోయింది. సౌతాఫ్రికాకు ఆస్ట్రేలియాతో మరో 2 టెస్టులు, అలాగే బంగ్లాదేశ్, ఇంగ్లండ్‌లతో సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. బంగ్లాదేశ్ కూడా రేసులో ఉండటంతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా మారింది.

# ఉప్పల్‌లో ఇక ఫ్లాట్ పిచ్ కాదు: విండీస్‌ను ఢీ కొట్టేందుకు బిగ్ ప్లాన్: తిలక్ వర్మ కామెంట్స్ వైరల్

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్) వేదికగా వెస్టిండీస్‌తో రేపు (అక్టోబర్ 14, 2026, బుధవారం) జరగనున్న నాలుగో టీ20 మ్యాచ్‌కు ముందు టీమిండియా స్టార్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్, లోకల్ బాయ్ తిలక్ వర్మ (ఀఅశ్రీఖని ఝతీమ్ఝ) విలేకరుల సమావేశంలో మాట్లాడాడు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడటం, పిచ్ పరిస్థితులు, తన బ్యాటింగ్ స్థానం, మూడో టీ20లో జరిగిన విచిత్రమైన రనౌట్ ఘటనపై తిలక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు.

### పిచ్ ఎలా స్పందిస్తుందో చూడాలి:

ఉప్పల్ గ్రౌండ్‌లో సాధారణంగా ఫ్లాట్ వికెట్ ఉంటుందని, అయితే ఈసారి పిచ్ స్వభావాన్ని మార్చారని ప్రచారం జరుగుతోందని తిలక్ వర్మ తెలిపాడు. కానీ ఈసారి పిచ్‌లో మార్పులు చేశామని చెబుతున్నారు. రేపటి మ్యాచ్‌లో పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో చూడాల్సి ఉంది. ప్రస్తుతం మేం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఎంతో అగ్రెసివ్‌గా ఆడుతున్నాం.. నాకు, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు హైదరాబాద్ ఉప్పల్ మైదానంలో ఎన్నో



(ఐపీఎల్ సన్‌రైజర్స్ అనుభవం) మ్యాచుల ఆడాం.. ఇది ఖచ్చితంగా మా టీమ్‌కు చాలా ప్లస్ అవుతుందని స్పష్టం చేశాడు.

### ఆ స్థానంలో బ్యాటింగ్ చేయాలని ఉంది:

తన బ్యాటింగ్ పొజిషన్ గురించి తిలక్ వర్మ మరోసారి క్లారిటీ ఇచ్చాడు. నాకు వ్యక్తిగతంగా నెంబర్ 3 పొజిషన్‌లో బ్యాటింగ్ చేయడం చాలా ఇష్టం.. కానీ ప్రస్తుతం జట్టుకు మిడిల్ ఆర్డర్‌లో నా అవసరం ఉంది. అందుకే టీమ్ మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు వస్తున్నాను అని తెలిపాడు.

### మూడో టీ20లో దురదృష్టకర రనౌట్:

ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో తాను రనౌట్ అయిన తీరుపై తిలక్ వర్మ స్పందిస్తూ.. గత మ్యాచ్‌లో నేను అలా రనౌట్ అవ్వడం నిజంగా దురదృష్టకరం. నేను కొట్టిన షాట్ బౌండరీకి వెళ్లిపోయిందని అనుకున్నాను.. మైదానంలో ఉన్న హోర్డింగ్ ఫ్లాష్ కావడం వల్ల బాల్ ఫోర్ వెళ్ళిందేమో అని పొరబడ్డాను అని విచారం వ్యక్తం చేశాడు. ఈ అనుభవం నుంచి ఒక పాఠం నేర్చుకున్నాను. ఇక నుంచి ఆన్-ఫీల్డ్ అంపైర్ అధికారికంగా ఫోర్ (ఖీశబతీ) సిగ్నల్ ఇచ్చే వరకు రన్ తీస్తూనే ఉంటాను అని నవ్వుతూ చెప్పుకొచ్చాడు.

### వెస్టిండీస్‌తో పోరుపై పర్ఫెక్ట్ ప్లానింగ్:

ప్రత్యర్థి వెస్టిండీస్ జట్టు ప్రమాదకరమైనదని తిలక్ వర్మ వ్యాఖ్యానించాడు. టీ20 క్రికెట్‌లో విండీస్ చాలా బలమైన జట్టు.. వారి టీమ్‌లో చివరి ప్లేయర్ వరకు హార్డ్ హిట్టింగ్ చేయగల సామర్థ్యం ఉంది.. కాబట్టి కరేబియన్ జట్టుని తక్కువ అంచనా వేయకుండా పర్ఫెక్ట్ ప్లాన్‌తో మైదానంలోకి దిగుతామని పేర్కొన్నాడు.




# తెలుగు ఇండస్ట్రీ లో ఈ జనరేషన్ 'టార్చ్ బేరర్లు వీళ్లే?



తెలుగు సినిమా ఇండస్ట్రీ కొత్త పుంతలు తొక్కుతూ ముందుకు సాగుతుంది. సినిమాలను తీయడం ఒక ఆర్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా విజువలైజ్ చేసి విజయం సాధించిన దర్శకుడికి దక్కే గౌరవం ప్రత్యేకమైనది. ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడిని అనుకరిస్తూ కొంతమంది డైరెక్టర్స్ అదే బాటలో నడుస్తుంటారు. ఒక రంగంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ, ఫ్రెష్ థాట్ ని ముందుకు తీసుకెళ్లే వాళ్ళని 'టార్చ్ బేరర్' అంటారు...'అరవింద సమేత' మూవీలో చెప్పినట్టుగా ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి బతుకు తాలుకు ఆలోచనలు మారుతుంటాయి. అలాగే సినిమా ఇండస్ట్రీలో కొన్ని సంవత్సరాలకు ఒకసారి సినిమాలు తీసే దర్శకుల ఆలోచన శైలి మారుతుంది. అలాగే సినిమాలు చూసే ప్రేక్షకుడి దృష్టి మారుతుంది. డిఫరెంట్ సబ్జెక్టులతో వచ్చే మూవీస్ ని ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ జనరేషన్ లో తెలుగు సినిమా ఇండస్ట్రీని ముందుకు తీసుకెళ్లే దర్శకులలో ముగ్గురుని 'టార్చ్ బేరర్లు' గా చెప్పుకోవచ్చు వాళ్ళెవరంటే.

### రాజమౌళి

వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ ఎమోషనల్ సన్నివేశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరక్కించడం లో రాజమౌళి సిద్ధహస్తుడు. విఎఫ్ఎక్స్ కి ప్రాధాన్యమున్న సినిమాలను తీయడం మనవల్ల కాదని భ్రమ పడిన వాళ్లందరికీ షాకిస్తూ హాలీవుడ్ ఇండస్ట్రీని మెప్పించేలా సినిమాలను తీసి సక్సెస్ లను సాధించాడు. సినిమా సినిమాకు తన పరిధిని విస్తరించుకుంటూ ప్రస్తుతం పాన్ వరల్డ్ స్థాయికి చేరుకున్నాడు. ఒకప్పుడు తెలుగు సినిమా ఇండస్ట్రీని పక్క ఇండస్ట్రీ వాళ్లే పట్టించుకునే వారు కాదు. అలాంటిది ఇప్పుడు ప్రపంచ స్థాయి దర్శకులు సైతం మన గురించి మాట్లాడుకుంటున్నారు అంటే అది రాజమౌళి వల్లే సాధ్యమైంది...

### సుకుమార్

మూస ధోరణిలో వెళ్తున్న సినిమాలకు స్వస్తి చెప్పి డిఫరెంట్ కథలను ట్రై చేసి, ప్రేక్షకుడి దృష్టి మార్చేసిన దర్శకుడు సుకుమార్...ఆడియన్స్ అభిరుచి కి అనుగుణంగా సినిమాలను చేస్తూ, కథల విషయంలో చాలా కేర్ తీసుకొని, స్క్రీన్ ప్లే ని అత్యుత్తమంగా ప్రజెంట్ చేశాడు. సుకుమార్ చేసిన ప్రయోగాలు కొన్ని విఫలమై ఉండొచ్చు. కానీ సినిమాను మాత్రం కొత్తగా ప్రజెంట్ చేయడంలో ఆయన ఎప్పుడు ఫెయిల్ అవ్వలేదు...

### సందీప్ రెడ్డి వంగ

'అర్జున్ రెడ్డి' సినిమాతో ప్రేక్షకుడి ఆలోచన ధోరణిని మార్చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా... బోల్డ్ కంటెంట్ తో సినిమాని చేసి నెక్స్ట్ లెవెల్ సక్సెస్ ను సాధించవచ్చని ప్రూవ్ చేశాడు... సినిమా మ్యూజిక్, నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్ ను కొత్తగా ప్రజెంట్ చేసిన దర్శకుడు సందీప్... అర్జున్ రెడ్డి, అనిమల్ రెండు సినిమాలతో ప్రేక్షకుల దృష్టి కోణాన్ని మార్చేశాడు. హీరో అంటే రాముడు మంచి బాలుడు గా ఉండాలని అలా ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్మే వాళ్ల నమ్మకాన్ని పటాపంచలు చేశాడు. హీరో అంటే సాధారణ మనిషి మాత్రమే. ఆయనలో పాజిటివ్ లతో పాటు నెగెటివిటీస్ కూడా ఉంటాయని చూపించాడు. అందుకే సందీప్ సైతం టార్చ్ బేరర్ గా నిలిచాడు...

ఈ ముగ్గురు దర్శకులు హిట్ సినిమాలను ఇస్తూనే తర్వాతి తరంలో వచ్చే మేకర్స్ కి ధైర్యాన్ని ఇచ్చారు. అందుకే వీళ్లు నిజమైన 'టార్చ్ బేరర్లు' అయ్యారు...




Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965